కలం నిఘా
WWW.KALAMNIGHA.COM
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ శుక్రవారం 21 మార్చి 2025
సంపుటి: 14, సంచిక: 348 పేజీలు 8, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam


## దంతేవాడ గుట్టలపై ఎన్‌కౌంటర్

30 మంది మావోయిస్టుల మృతి.. భారీ ఎత్తున ఆయుధాలు స్వాధీనం



2

## ఏపీ సద్దాంగా ఊహించుకున్న జగన్

రుషికొండ భవనాలపై ఆలోచన చేస్తున్నాం

700 కోట్లతో భవనాల నిర్మాణంపై మంత్రి లోకేశ్ విమర్శలు



2

# ఏపీ అసెంబ్లీకి దొంగల్లా వస్తున్న ఎమ్మెల్యేలు!

సభకు హాజరు కాకుండా సంతకాలు చేస్తున్న ఎమ్మెల్యేలు

సభలో వారి పేర్లను ప్రకటించిన సభాపతి

దొంగతనంగా సంతకాలు చేసి వెళితే ఎలా..?

సభకు రాకుండా సంతకాలు చేయడం సబబేనా

ప్రజలు ఎన్నుకున్నది ఇందుకేనా..!

అసెంబ్లీలో వైకాపా సభ్యుల తీరుపై స్పీకర్ అసహనం

**అమరావతి మార్చి 20(నిఘా న్యూస్):** వైకాపాకు చెందిన ఎమ్మెల్యేలు శాసనసభకు రాకుండా సంతకాలు చేస్తుండటంపై స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. వైకాపా ఎమ్మెల్యేలు సభకు హాజరవడం మీరెవరైనా చూశారా అంటూ సభ్యులను స్పీకర్ ప్రశ్నించారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన సభ్యులు సభకు సగౌరవంగా హాజరుకావాల్సి ఉందన్నారు. వైకాపా సభ్యులు ఎవరికీ కనపడకుండా దొంగచాటుగా వచ్చి రిజిస్టర్‌లో సంతకాలు చేయాల్సిన పనేముందని అసహనం వ్యక్తం చేశారు. అలా వచ్చి వెళ్లడం వారి గౌరవాన్ని పెంచదన్నారు. ఎన్నికైన వారు సభకు రావాలి. ప్రజల సమస్యలపై చర్చించాలి. ప్రజలు ఎన్నుకుందే అందుకు అని గుర్తించాలని స్పీకర్ అన్నారు. ఈ మేరకు అసెంబ్లీలో సభ్యుల హాజరుపై స్పీకర్ అయ్యన్నపాత్రుడు కీలక ప్రకటన చేశారు. ఈ సమావేశంలో 25 ప్రశ్నలకు సమాధానాలు రాలేదని అన్నారు. ప్రతిపక్ష ..మిగతా 2లో



## చిరంజీవికి యూకే పార్లమెంట్ సన్మానం

లైఫ్‌టైం అచీవ్‌మెంట్ పుస్కారం అందచేత

చిరుకు తమ్ముడిగా పుట్టినందుకు గర్విస్తున్నా: పవన్



2




## రేవంత్‌పై ఈగ వాలనివ్వని కిషన్ రెడ్డి, బండి

ప్రస్తుత పరిస్థితుల్లో బీఆర్ఎస్ గెలవడం చారిత్రక అవసరం

సూర్యాపేట సభలో కేటీఆర్ ప్రసంగం

వచ్చే ఏడాది కేటీఆర్ పాదయాత్ర .. ఈ సంవత్సరంలో జిల్లాల యాత్ర

పెద్దాయన అనుమతితో కసరత్తు జరుగుతుందని వెల్లడి

**సూర్యాపేట మార్చి 20(నిఘా న్యూస్):** ఓ సింగర్ చెప్పినట్లుగా అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఓటమికి అసూయ, ద్వేషం, ఆశ కారణమైనట్లు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. ఈ మూడిరటి వల్లే బీఆర్ఎస్ పార్టీ అనుకున్నన్ని సీట్లు సాధించలేకపోయిందని ఆ సింగర్ చెప్పారని కేటీఆర్ తెలిపారు. భారాసను అధికారంలోకి తీసుకురావడమే ధ్యేయంగా వచ్చే ఏడాది నుంచి పాదయాత్ర చేయనున్నట్లు- ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలిపారు. సూర్యాపేటలో మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. సూర్యాపేటలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ సభలో కేటీ-ఆర్ పాల్గొని ప్రసంగించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మెడికల్ కాలేజీలు, దామరచర్ల విద్యుత్ ప్లాంట్, యాదాద్రి ఆలయంతో పాటు- ఎన్నో ప్రాజెక్టులు నిర్మించాం కదా.. ఎందుకు ఓడిపోయామని ఓ సింగర్‌తో అంటే. ఆయన ఇలా సమాధానం చెప్పారు. అసూయ అంటే అధికార పార్టీలోకి రాగానే ఎమ్మెల్యేలు కొత్త కారు, కొత్త ఇల్లు ..మిగతా 2లో

## నేను ఆదేశిస్తే కేటీఆర్ వీపు...

# పగల గొట్టరా!



మిస్ వరల్డ్ పోటీలు నిర్వహిస్తే కేటీఆర్‌కు వచ్చిన నొప్పి ఏంది?

### కోదండరామ్ ఇంటి తలుపులు పగలగొట్టినోళ్లకు కేటీఆర్ ఇంటి తలుపులు పగలగొట్టడం ఎంతసేపు

ప్రభుత్వం ఇస్తున్న ఉద్యోగాలను ప్రతిపక్షాలు అడ్డుకుంటున్నాయి

ఉద్యోగ ఖాళీలు ఉండకూడదని ఆదేశం

జాబ్ క్యాలెండర్‌తో పాటు.. కారుణ్య నియామకాలు

నిరుద్యోగులను మోసం చేసినందుకే బీఆర్ఎస్ ఓటమి

మిస్ వరల్డ్ పోటీలతో పేరుతో పాటు బిజినెస్ జరుగుతుంది

ప్రజా పాలనలో కొలువుల పండుగ బిల్డ్ నౌ పోర్టల్ ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్

**హైదరాబాద్ మార్చి 20(నిఘా న్యూస్):** సీఎం పదవి చేపట్టడం కన్నా, జడ్పీటీసీగా గెలిచినప్పుడే ఎక్కువ ఆనందం కలిగిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. మొదటి సారిగా వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. హైదరాబాద్ రవీంద్రభారతిలో నిర్వహించిన 'ప్రజాపాలనలో కొలువుల పండగ' కార్యక్రమంలో ఆయన పాల్గొని 'బిల్డ్ నౌ పోర్టల్'ను ప్రారంభించారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, పురపాలక శాఖల్లో కారుణ్య నియామకాలకు సంబంధించి 922 మందికి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ కారుణ్య నియామకాలు క్రమం తప్పకుండా చేపట్టాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనన్నారు. కారుణ్య నియామకాలు మీ హక్కు. గత ప్రభుత్వం కారుణ్య నియామకాలు చేపట్టకపోవడం వల్ల మీరు పదేళ్లు నష్టపోయారు. జాబ్ క్యాలెండర్ తో పాటుగా కారుణ్య నియామకాలు కూడా ఇవ్వాల్సిందే. తెలంగాణ ..మిగతా 2లో

నల్లమల్ల నుంచి వచ్చాను, మానవ మృగాలు ఎలా ఉంటాయో నాకు తెలియదా : రేవంత్



## బెట్టింగ్ యాప్స్‌లో... రానా, విజయ్ దేవరకొండ, ప్రకాశ్ రాజ్‌లపై కేసు

2

## ఏదీ ఆనాటి జై కిసాన్ జై జవాన్ స్ఫూర్తి



జై ఆదాని, జై అంబానీ అంటున్న పాలకులు


వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు కట్టబెట్టే యత్నం

75 ఏళ్ల స్వతంత్ర దేశంలో 36శాతం భూమికి మాత్రమే సాగునీరు

వర్షాధారంతోనే 64 శాతం భూమిలో సాగు

రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు భాగం హేమంతరావు

**వైరా మార్చి 20 (నిఘా న్యూస్):** రైతు పోరాటాల ద్వారానే వ్యవసాయ రంగ సమస్యలు పరిష్కారమవుతాయని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు భాగం హేమంతరావు తెలిపారు.సమస్యలు పరిష్కరించకుండా వ్యవసాయ రంగం సంక్షోభం వీడదని ఆయన స్పష్టం చేశారు.తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా 21వ మహాసభలను గురువారం నిర్వహించారు. మహాసభల ప్రారంభం సూచికంగా రైతు సంఘం పతాకాన్ని సీనియర్ నాయకులు బండారుపల్లి ముత్తయ్య ఆవిష్కరించారు.అమరవీరుల స్థూపాన్ని భాగం హేమంతరావు ఆవిష్కరించగా ఫోటో ఎగ్జిబిషన్ ను రాష్ట్ర నాయకులు జమ్ముల జితేందర్ రెడ్డి ప్రారంభించారు.దొండపాటి రమేష్,పుచ్చకాయ వెంకటేశ్వర్లు ,జక్కుల రామారావు, బానోత్ రవి అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు.ఈ సందర్భంగా భాగం హేమంతరావు మాట్లాడుతూ గతంలో ఎప్పుడూ లేనివిధంగా భారతదేశ వ్యవసాయ రంగం సరికొత్త సవాళ్లను ఎదుర్కొంటుందని చెప్పారు.75 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో రైతు ఆత్మహత్యలు ఆగడం ..మిగతా 2లో



2

## తొలిసారి పడి పడి నవ్విన చంద్రబాబు

ఏపీ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీల సాంస్కృతిక ప్రదర్శన

ముగిసిన క్రీడా సాంస్కృతిక పోటీలు



## ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక మలుపు

హరీష్ రావు, మాజీ డీసీపీ రాధాకిషన్ రావులపై కేసు కొట్టివేత

2

## మిస్ వరల్డ్ పోటీలకు... హైదరాబాద్ ఆతిథ్యం

140 దేశాలకు చెందిన అందాల భామల హాజరు


మే 7 నుండి 31వ తేదీ వరకు పోటీలు

అందాల పోటీలను రాజకీయ కోణంలో చూడవద్దు

ప్రీ ఈవెంట్ వేడుకల్లో మంత్రి జూపల్లి

**హైదరాబాద్ మార్చి20(నిఘా న్యూస్):** హైదరాబాద్ మిస్ వరల్డ్ 2025 పోటీలకు ఆతిథ్యమిచ్చేందుకు సిద్ధమవుతోంది. మే 7 నుండి 31వ తేదీ వరకు జరగనున్న ఈ అంతర్జాతీయ అందాల పోటీల్లో సుమారు 140 దేశాలకు చెందిన అందాల భామలు పాల్గొనబోతున్నారు. తెలంగాణను అంతర్జాతీయంగా గుర్తింపును తెచ్చే ఈ వేదిక, రాష్ట్ర పర్యాటక రంగాన్ని మరింత అభివృద్ధి చేయనుంది. ఈ పోటీల సందర్భంగా, మిస్ వరల్డ్ పోటీల్లో పాల్గొనే అందాల భామలు మే నెలలో ..మిగతా 2లో





## బందీలను విడుదల చేయని హమాస్

2

పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్తతలు

టెల్‌అవీవ్‌పై ఇజ్రాయిల్ వైమానిక దాడులు

తాజాగా 70 మంది మృతి చెందినట్లు అంచనా

# ఏపీ సద్దాంగా ఊహించుకున్న జగన్

విజయవాడ మార్చి 20(నిఘా న్యూస్): వైసీపీ నేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తనను తాను ఏపీ సద్దాం హుస్సేన్ గా ఊహించుకున్నారని మంత్రి లోకేశ్ మండిపడ్డారు. 30 ఏళ్ల పాటు- పదవిలో కొనసాగుతానని కలలు కన్నారంటూ లోకేశ్ ఎద్దేవా చేశారు. రుషికొండలో నిర్మించిన విలాసవంతమైన ప్యాలెస్ పై స్పందిస్తూ వైవిధ్యంగా వ్యాఖ్యానించారు. రుషికొండ ప్యాలెస్ గురించి నారా లోకేశ్ మాట్లాడుతూ 'తొలుత ఇది ఏపీ ప్రభుత్వ పర్యాటక శాఖ ప్రాజెక్ట్, తర్వాత అది శీశ్ మహల్ గా మారింది. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తనను తాను ఏపీ సద్దాం హుస్సేన్ గా భావించారు. అందుకే మరో 30 ఏళ్ల పాటు తానే పదవిలో ఉంటానని నమ్మి అంత విలాసవంతమైన భవనాన్ని నిర్మించారని చెప్పుకొచ్చారు. లోకేష్ మాట్లాడుతూ 'మా తాత, నాన్న ఇద్దరు ముఖ్యమంత్రులుగా పని చేశారు. కానీ వారి హయాంలో నేను ఇంత విలాసవంతమైన భవనాన్ని, ఇంత పెద్ద గదులను చూడలేదు. శీశ్ మహల్ నిర్మాణం కారణంగా పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల శాఖ రాష్ట్ర ప్రభుత్వం మీద 200 కోట్ల రూపాయల జరిమానా విధించిందని తెలిపారు. 'వైసీపీ అధ్యక్షుడిది చాలా చిన్న కుటుంబం. ఆయన తల్లి, సోదరులను కుటుంబం నుంచి పంపించి వేశారు. ప్రస్తుతం ఆయన, భార్య, పిల్లలు మాత్రమే ఉన్నారు. కేవలం నలుగురు కుటుంబ సభ్యుల కోసం 700 కోట్ల రూపాయలు ఖర్చు చేశారు. ఆఖరికి ప్రధాన మంత్రి కూడా ఇంత పెద్ద ఇంట్లో నివాసం ఉండరని చెప్పుకొచ్చారు. తమ ప్రభుత్వం ఆ భవనాన్ని ఎలా వినియోగించుకోవాలో అనే అంశంపై ఆలోచనలు చేస్తుంది అని తెలిపారు.

# ఏపీ అసెంబ్లీకి... దొంగల్లా వస్తున్న ఎమ్మెల్యేలు!

మొదటి పేజీ తరువాయి...

సభ్యులు ప్రశ్నలు వేయడం వల్ల మరో ఇద్దరు మెంబర్లు అడగడానికి ఇబ్బంది వస్తోందన్నారు. ఇది సమంజసం కాదని.. ప్రశ్నలు అడగడానికి వారు సభలో ఉండడం లేదని. ఇది చాలా దురదృష్టకరమని అన్నారు. సభ్యులు సభకు రావాలని, ప్రజా ప్రతినిధులుగా ఎన్నికయిన సభ్యులు సగౌరవంగా సభకు రావాలని సూచించారు. ఈ క్రమంలో వైఎస్సార్‌సీపీ సభ్యుల తీరుపై స్పీకర్ అయ్యన్నపాత్రుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ పార్టీ సభ్యులు దొంగల్లా సభకు వస్తున్నారని, సంతకాలు పెట్టి వెళుతున్నారని మండిపడ్డారు. ఇది మంచి పద్ధతి కాదని అన్నారు. రిజిస్టర్‌లో సంతకాలు చేసిన వారు సభలో తనకు కనిపించలేదని అయ్యన్న పాత్రుడు అన్నారు. ప్రజా ప్రతినిధులుగా ప్రజలు మిమ్మల్ని ఎన్నుకున్నారని, మొఖం చాటేయడం ఎందుకని సభాపతి అయ్యన్న వైఎస్సార్‌సీపీ సభ్యులను ఉద్దేశించి ప్రశ్నించారు. దొంగల్లా వచ్చి సంతకాలు చేసి వెళ్లడం ఏంటన్నారు. హాజరు పట్టీలో సంతకాలు చేసి సభకు రాకపోవడం వారి గౌరవాన్ని పెంచదన్నారు. వై బాలనాగిరెడ్డి, తాటిపర్తి చంద్రశేఖర్, రేగం మత్స్యలింగం, విరూపాక్షి, దాసరి సుధ, అమరనాథ రెడ్డి, విశ్వేశ్వరరాజులు తదితరులు ఇలా సంతకాలు చేసి వెళ్లిపోతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గవర్నర్ ప్రసంగం తరువాత వేర్వేరు రోజుల్లో వారు సంతకాలు చేసి వెళ్లినట్టు- తెలుస్తోందన్నారు. మీకు ఓట్లేసిన ప్రజలకు ఇలా చేసి తలవంపులు తేవద్దని కోరుతున్నామని అయ్యన్న పాత్రుడు అన్నారు. దొంగల్లా వచ్చి సంతకాలు పెట్టాల్సిన అవసరం వైఎస్సార్‌సీపీ సభ్యులకు లేదని, వారు గౌరవంగా సభకు వచ్చి మాట్లాడవచ్చు కదా అని స్పీకర్ అయ్యన్న అన్నారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక మలుపు

హైదరాబాద్ మార్చి 20(నిఘా న్యూస్): రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ మంత్రి హరీష్ రావు , మాజీ డీసీపీ రాధాకిషన్ రావులకు తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. ఫోన్‌టాపింగ్ కేసులో ఎఫ్ఐఆర్‌ను న్యాయస్థానం కొట్టివేసింది. పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌లో ఫోన్ టాపింగ్ కేసు నమోదు అయ్యింది. రియల్ ఎస్టేట్ వ్యాపారి చక్రధర్ గౌడ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు పోలీసులు. మాజీ మంత్రి హరీష్‌రావు, మాజీ డీసీప రాధాకిషన్ రావులను నిందితులుగా చేర్చారు. ఈ కేసులో ఇప్పటికే వాదనలు ముగియగా, గురువారం హైకోర్టు తీర్పు వెలువరించింది. ఫోన్ ట్యాపింగ్ కేసును కొట్టివేస్తూ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. హరీష్‌రావు, రాధాకిషన్ వాదనలతో ఏకభవించిన హైకోర్టు. పంజాగుట్టలో నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేస్తూ తీర్పు ఇచ్చింది.

# నేను ఆదేశిస్తే కేటీఆర్ వీపు... పగల గొట్టరా!

మొదటి పేజీ తరువాయి...

ఉద్యమంలో నిరుద్యోగుల పాత్ర మరువలేనిది. స్వరాష్ట్రం వచ్చినా నిరుద్యోగుల కల నెరవేరలేదు. పేదలు, బడుగుబలహీన వర్గాలవారే పోటీ పరీక్షలకు సిద్ధమవుతారు. నిరుద్యోగుల బాధలను ప్రజా ప్రభుత్వం గుర్తించింది. అందుకే ఏడాదిలోనే 59 వేల ఉద్యోగాలు ఇచ్చాం అని వివరించారు. నిరుద్యోగులను నిర్లక్ష్యం చేయడం వల్లే భారాస ఓడిపోయింది. మాకు ఉద్యోగాలు ఇవ్వని మీకు ఉద్యోగాలు ఎందుకని నిరుద్యోగులు భారాసను ఓడిరచారు. కారుణ్య నియామకాలపై మాట్లాడే హక్కు భారాసకు లేదన్నారు. నిరుద్యోగుల బాధలు నాకు తెలుసు. ఉద్యోగ ఖాళీలను పెండిరగ్ పెట్టొద్దని ఆదేశాలిచ్చా. పరీక్షలు నిర్వహించి నెలల వ్యవధిలోనే ఫలితాలు ఇచ్చాం. 30, 40 రోజుల్లో గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3 ఉద్యోగాల నియామకాలు పూర్తి చేస్తాం. ఉద్యోగాలు ఇచ్చినా ప్రతిపక్షాలు అడ్డుకుంటున్నాయని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఇదే సందర్భంలో విపక్షాల విమర్శలపై ధీటుగా స్పందించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై, సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర వ్యతిరేకత వచ్చిందని, సీఎంపై ప్రజలు కోపంతో ఉన్నారని ప్రతిపక్షాలు చేస్తోన్న విమర్శలకు సీఎం రేవంత్ రెడ్డి గట్టి కౌంటర్ ఇచ్చారు. నా మీద వ్యతిరేకత, కోపం ఉందని కొందరు అంటున్నారు.. రైతు రుణ మాఫీ చేసినందుకు నాపై కోపంగా ఉన్నారా..? మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించినందుకు కోపంగా ఉన్నారా..? మహిళలను కోటీశ్వరులను చేసేందుకు ప్రయత్నం చేస్తున్నందుకు కోపంగా ఉన్నారా..? 59 వేల మందికి ఉద్యోగాలు ఇచ్చినందుకు నాపై కోపంగా ఉన్నారా..? దేనికి ప్రజలు నాపై కోపంగా ఉంటారంటూ ప్రతిపక్షాలపై మండిపడ్డారు. అలాగే.. రేవంత్ రెడ్డికి పాలన మీద పట్టు రాలేదంటూ వస్తోన్న విమర్శలపైన ఆయన స్పందించారు. రేవంత్ రెడ్డికి పాలనపై పట్టు రాలేదని కొందరు అంటున్నారు. రాజయ్యను కారణం లేకుండా మంత్రి పదవి నుంచి తొలగిస్తే పట్టు వచ్చినట్టా..? సచివాలయానికి రోజు వెళ్లకపోతే పట్టు- వచ్చినట్టా అని ప్రశ్నించారు. ఏమి తెలియకుండానే ఈ స్థాయికి వచ్చానంటారా..? నల్లమల్ల నుంచి వచ్చా.. మానవ మృగాలు ఎలా ఉంటాయో నాకు తెలియదా అని హాట్ కామెంట్స్ చేశారు. కాకపోతే సీఎం అనేటోడికి విజ్ఞత ఉండాలని.. అందుకే నేను విజ్ఞతతో ప్రవర్తిస్తున్నానని అన్నారు. అందుకే ఇవాళ సామాన్యుడు కూడా సెక్రటేరియట్‌కు వస్తున్నారన్నారు. నేను ఆదేశాలు ఇస్తే కేటీఆర్ ఈపులు పగొలగొట్టరా..? కోదండరామ్ ఇంటి తలుపులు పగలగొట్టినోళ్లు కేటీఆర్ ఇంటి తలుపులు పగలకొట్టడం ఎంతసేపు,వాళ్లలాగే మేం అణిచివేయాలనుకుంటే ఎంతసేపు అని హాట్ కామెంట్స్ చేశారు. ఇకపోతే టిటిడి వ్యవహారంపైనా ఘాటు వ్యాఖ్యలు చేశారు. వారికి టిటిడి ఉంటే మనకు వైటిడి, భద్రాద్రి ఉందన్నారు. వాళ్లను బతిలాడి దర్శనం కోసం పాకులాడాలా అని అన్నారు. మకు ఇక్కడ శివాలయాలు తక్కువా అని అన్నారు. మిస్ ఇండియా పోటీలు నిర్వహిస్తే కెటిఆర్‌కు వచ్చిన నొప్పేందని అన్నారు. ఫార్ములా కేసులోకోట్లు కొల్లగొట్టిన నీకు నాపై మాట్లాడే అర్హత లేదన్నారు. మిస్ ఇండియా పోటీలతో మూడు వేల ఛానల్స్ వస్తున్నాయని, ఫుడ్ ఇండస్ట్రీకి పెద్ద పండగని అన్నారు. కెసిఆర్ మందు డోర్ డెలివరీ చేస్తే, నేను ఇసుక డెలివరీ చేస్తున్నా, జానారెడ్డి లాంటి వారిని అవమానించారు. సిఎం అయినంత మాత్రాన టెంపర్ మారదని రేవంత్ స్పష్టం చేశారు.

# తొలిసారి పడి పడి నవ్విన చంద్రబాబు

విజయవాడ మార్చ్ 20 (నిఘా న్యూస్): ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల క్రీడా పోటీలు ముగిశాయి. అనంతరం సాంస్కృతిక సంబరాలు ఘనంగా ప్రారంభం అయ్యాయి. ఈ వేడుకల్లో వైసీపీకు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొనలేదు. దీంతో కొందరు మాత్రం ఫోటో సెషన్ కు హాజరు అయ్యారు. ఈ వేడుకల్లో రఘురామకృష్ణరాజు దుర్యోధనుడి పాత్రలో ప్రేక్షకులను అలరించారు. ఆయన నటనకు పవన్ కళ్యాణ్, చంద్రబాబు నాయుడుతో సహా పలువురు నేతలు ముగ్ధులయ్యారు. దానవీర శూర కర్ణ నాటకంలో సుయోధనుడి పాత్రలో ఎన్టీఆర్ డైలాగులతో అదరగొట్టారు. ఏమంటివి ఏమంటివి, అంటూ ఆయన చేసిన ప్రదర్శన చూపరులను మంత్రముగ్ధులను చేసింది. ఆయన ప్రదర్శన అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తో కలిసి గ్రూప్ ఫొటో దిగారు. రఘురామకృష్ణరాజు దానవీర శూర కర్ణ నాటకంలోని దుర్యోధనుడి పాత్రలో అద్భుతంగా నటించారు. ఎన్టీఆర్ డైలాగులను ఆయన తనదైన శైలిలో పలికి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఆయన ఆహార్యం, డైలాగ్ డెలివరీ ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. రఘు రామకృష్ణరాజు నటనకు పవన్ కళ్యాణ్, చంద్రబాబు నాయుడు పడిపడి



నవ్వారు.ఆయన డైలాగులు, హావభావాలకు వారు ఫిదా అయ్యారు. నేతలందరూ రఘురామకృష్ణరాజు నటనను మెచ్చుకున్నారు. పర్యాటక మంత్రి కందుల దుర్గేష్ పల్నాటి వీర కిశోరం బాలచంద్రుడి పాత్రలో నటించి ఆకట్టుకున్నారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కరతాళ ధ్వనులతో ఆయనను అభినందించారు. జగన్ పై వ్యంగ్య స్కిట్ లు ప్రదర్శించారు. జగన్ ఏ కార్యక్రమానికి వెళ్లినా ఒకే రకమైన హావభావాలు ప్రదర్శిస్తారని, ఆయన పార్టీ నేతలు బూతులు మాట్లాడతారని ఎద్దేవా చేశారు. ఎమ్మెల్యేల విచిత్ర కోర్కెలు అనే స్కిట్ కూడా ప్రదర్శించారు. అలాగే చంద్రబాబు నలుగురు పిల్లలను కనమని చెబుతుంటే, టీడీపీ ఎమ్మెల్యే పెళ్లి కొడుకు కాపురానికి రానని చెబుతున్నాడని, ఆయనను బతిమాలే బాధ్యత ఎమ్మెల్యేపైనే ఉందంటూ సెటైర్లు వేశారు. నారాయణ, భాష్యం సంస్థల్లో సీట్లు అడగడం, పవన్ కళ్యాణ్, బాలకృష్ణలతో సినిమా అవకాశాలు ఇప్పించమని సిఫార్సులు కోరడం వంటి అంశాలను కూడా ఇందులో ప్రస్తావించారు. ఈ సాంస్కృతిక కార్యక్రమంలో కొందరు నేతలు తమ ఏకపాత్రాభినయంతో ఆకట్టుకోగా, మరికొందరు తమ ప్రస్తుత పరిస్థితిని స్టేజ్ పై వివరించారు. జగన్ పై పంచ్ లు వేసిన స్కిట్ కు ఎక్కువ స్పందన లభించింది. చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్ నవ్వుతూ కనిపించారు. అయితే, మహిళా శాసనసభ్యులు ఉన్నప్పటికీ కొన్నిచోట్ల సెన్సార్ డైలాగులు వినిపించడం కాస్త ఇబ్బందికరంగా మారింది. ఈ సాంస్కృతిక కార్యక్రమాలు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు మంచి వినోదాన్ని అందించాయి.

# చిరంజీవికి యూకె పార్లమెంట్ సన్మానం

హైదరాబాద్ మార్చి 20(నిఘా న్యూస్): ప్రముఖ నటుడు చిరంజీవిని హౌస్ ఆఫ్ కామన్స్ యూకే పార్లమెంట్‌లో ఘనంగా సత్కరించారు. లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ పురస్కారాన్ని ఆయనకు ప్రదానం చేశారు. నాలుగున్నర దశాబ్దాలుగా సినిమాల ద్వారా కళారంగానికి, సమాజానికి చేసిన సేవలకుగానూ చిరంజీవికి ఈ గౌరవం దక్కింది. యూకే అధికార లేబర్ పార్టీ ఎంపీ నవేందు మిశ్రా ఆధ్వర్యంలో ఈ వేడుక జరిగింది. పార్లమెంట్ సభ్యులు సోజన్ జోసెఫ్, బాబ్ బ్లాక్‌మాన్ తదితరులు పాల్గొన్నారు. దీనికి సంబంధించిన వీడియోలు, ఫొటోలు వైరల్ అవుతున్నాయి. గతేడాది చిరంజీవికి గిన్నిస్ బుక్ వరల్డ్ రికార్డు, ఏయన్నార్ జాతీయ పురస్కారం, ఇంటర్నేషనల్ ఇండియన్ ఫిల్మ్ అకాడమీ (ఐఫా)- 'అవుట్ స్టాండిరగ్ అఛీవ్‌మెంట్ ఇన్ ఇండియన్ సినిమా' గౌరవం దక్కిన సంగతి తెలిసిందే. 156 సినిమాలు, 537 పాటలు, 24 వేల స్టెప్పులతో ప్రేక్షకులను విశేషంగా అలరించినందుకు ఆయన గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు దక్కించుకున్నారు. అక్కినేని నాగేశ్వరరావు శత వసంతాల వేడుకల్లో భాగంగా ఆ అవార్డును స్వీకరించారు. గతేడాదే.. దేశంలో రెండో అత్యున్నతమైన పద్మ విభూషణ్ పురస్కారాన్ని అందుకున్నారు. యూకే పార్లమెంట్‌లో ఘనంగా సత్కరించిన విషయం తెలిసిందే. సినీ, సేవా రంగాల్లో విశేష కృషి చేసిన చిరంజీవికి జీవిత సాఫల్య పురస్కారం అందించింది. చిరుకు ఈ పురస్కారం రావడంపై పవన్‌కల్యాణ్ ఆనందం వ్యక్తంచేశారు.

# ఏదీ ఆనాటి జై కిసాన్ జై జవాన్ స్ఫూర్తి

మొదటి పేజీ తరువాయి...

లేదన్నారు.మోడీ పాలనలో వ్యవసాయ రంగాన్ని కార్పొరేటర్లకు కట్టబెట్టే ప్రయత్నం జరుగుతుందన్నారు.18 శాతం జిడిపి గల వ్యవసాయం రంగంపై కార్పొరేటర్లు కన్ను పడిందని ఆరోపించారు. లాల్ బహదూర్ శాస్త్రి జై కిసాన్ జై జవాన్ నినాదం ఇస్తే ఇప్పటి పాలకులు జై అదానీ జై అంబాని అంటున్నారని విమర్శించారు.766 మంది రైతులు బలిదానం తర్వాత నల్ల చట్టం అమలుపై వెనకడుగు వేసిన మోడీ దొడ్డి దారిన మరలా ఆ చట్టాన్ని అమలు చేసే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు.75 సంవత్సరాల స్వతంత్ర దేశంలో ఇప్పటివరకు కేవలం 36 శాతం భూమికి మాత్రమే సాగునీరు అందిస్తున్నారని 64శాతం భూమిలో సాగు వర్షాధారం ద్వారా జరుగుతుందన్నారు. కమ్యూనిస్టుల పోరాట ఫలితంగా బ్యాంకుల జాతీయకరణ జరిగిందని, అవే బ్యాంకులు ఇప్పుడు రైతులకు రుణాలు ఇవ్వకపోగా కార్పొరేటర్ల సేవలో మునిగితేలుతున్నాయని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం 16.5 లక్షలు కోట్ల రూపాయల కార్పొరేటర్ల రుణాలను రద్దు చేసిందని, రైతు రుణాల పట్ల ఈ ప్రభుత్వం కనీసం స్పందించడం లేదన్నారు. స్వామినాథన్ కమిటీ సిఫార్సులను అమలు చేయాలని రైతు సంఘం అనేక పోరాటాలు నిర్వహించిందని తెలిపారు.గిట్టుబాటు ధరలు వ్యవసాయ ఉత్పత్తులకు సంబంధించిన పెట్టుబడికి 50 శాతం కలిపి మద్దతు ధర నిర్ణయించాలని డిమాండ్ చేశారు. సాగు గిట్టుబాటు కాక రైతులు అసంఘటిత కార్మికులుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని చెప్పిన మోడీ ప్రభుత్వం కనీస చర్యలు చేపట్టలేదన్నారు. మోడీ అమలు చేస్తున్న పంటల బీమా వల్ల కార్పొరేట్ ఇన్సూరెన్స్ కంపెనీలు మాత్రమే లాభపడ్డాయన్నారు.మొత్తం ఇన్సూరెన్స్ కంపెనీలకు 62 వేల కోట్ల రూపాయల లాభాలు రాగా అంబానీ కంపెనీకి 11 వేల కోట్ల రూపాయలు లాభం వచ్చిందన్నారు. సీతారామ ప్రాజెక్టు వ్యయం పెరుగుతుంది తప్ప ప్రాజెక్టు పూర్తి కావడం లేదన్నారు. తెలంగాణ ప్రభుత్వం రుణమాఫీ రైతు భరోసా అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. రైతుల ఆగ్రహానికి గురైన ఏ ప్రభుత్వం కూడా మనుగడ సాధించలేదన్నారు. చైతన్యం కలిగిన తెలంగాణ రైతాంగం సమస్యల పరిష్కారానికి పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు.రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొండపర్తి గోవిందరావు, కార్యదర్శి నివేదిక ప్రవేశపెట్టగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్,రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహమ్మద్ మౌలానా, సిపిఐ రైతు సంఘం నాయకులు ఎర్రబాబు,తాటి వెంకటేశ్వరరావు,మెడికంటి వెంకటరెడ్డి,జాగర్లమూడి రంజిత్,యామాల గోపాలరావు,ఏపూరి లతా దేవి సింగ్, నరసింహారావు, తోట రామాంజనేయులు, ఏపూరి రవీంద్రబాబు, తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, బానోతు రామకోటి, అమర్, వీరభద్రం,మందడపు రాణి,ఏలూరు భాస్కరరావు,భాగం ప్రసాద్, కూచిపూడి రవికుమార్, బెజవాడ రవి,పగడాల మల్లేష్,ఇటికాల రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్‌పై ఈగ వాలనివ్వని కిషన్ రెడ్డి, బండి

మొదటి పేజీ తరువాయి...

కట్టుకున్నాడని ప్రచారం చేశారు. ఇది వరకు అంగి లేకుండా తిరిగినట్టు- ఇవాళ కొంత మంది నాయకులు కొత్త అంగి వేసుకున్నట్టు అసూయ పడ్డారు. మరో వైపు ద్వేషం..ఈ రాష్ట్రాన్ని కుటుంబం కోసం తెచ్చినట్టు.. దొర పాలన అని ప్రజల్లో ద్వేషం నిండే విధంగా అగ్ర నాయకత్వంపై ప్రచారం చేశారు. ఇక ఆశ.. కేసీఆర్ పదివేలు ఇస్తుండు. నేను పదిహేను వేలు వేస్తా.. ఇద్దరికీ పెన్షన్లు ఇస్తా అని ఆశ పెట్టిండు. ఎతుల వెంకట్ రెడ్డి, కోతుల ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆశలు పెట్టి మోసం చేశారు. కాంగ్రెసోడు, బీజేపోడు అభివృద్ధి గురించి మాట్లాడలేదు. మెడికల్ కాలేజీ, ఎస్పీ ఆఫీసు గురించి మాట్లాడలేదు. కొత్త మండలాలు, కొత్త గ్రామ పంచాయతీల గురించి చెప్పలేదు. అసూయ, ద్వేషం, ఆశ నింపి ఓడగొట్టారని కేటీఆర్ గుర్తు చేశారు. కేసీఆర్ హయాంలో భూముల ధరలు పెరిగాయి. దాంతో అందరి సంపద పెరిగింది. టీఆర్ఎస్ సంపద పెరగొద్దు, కానీ కాంగ్రెస్, బీజేపీ సంపద పెరగాలట. కేసీఆర్ దొర అని యూట్యూబ్‌లో పనికిమాలిన చెత్త మాట్లాడి తిట్టని తిట్లు- తిట్టి విషప్రచారం చేసి అధికారంలోకి వచ్చిండు. ఇవాళ అదే యూట్యూబ్ వాళ్లను గుడ్డలుడదీసి కొడుతాడట. ఆయన కాడికి వస్తే అన్ని గుర్తుకు వస్తున్నాయి. ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిండు రేవంత్ రెడ్డి అని కేటీఆర్ ధ్వజమెత్తారు. తెలుగువారి ఆత్మ గౌరవాన్ని దేశానికి చాటింది మొదట ఎన్టీఆర్,ఆ తరువాత కేసీఆర్ అని తెలిపారు. గులాబీ జెండా లేకపోతే తెలంగాణ రాష్ట్రమే లేదు అని పేర్కొన్నారు. ప్రతిపక్ష పార్టీగా కూడా సమర్థవంతంగా నిలబడిరది. విజయవంతంగా ఉద్యమం, సమర్థవంతమైన పాలన అందించింది బీఆర్ఎస్ పార్టీ. తమ పాలన తెలంగాణ రాష్ట్రానికి అవసరం. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఓటమి తరువాత బీఆర్ఎస్ పని అయిపోయిందని మాట్లాడుతున్నారని కేటీఆర్ అన్నారు. అయితే, బీఆర్ఎస్ పార్టీకి పోయింది అధికారమే. ప్రజల అభిమానం కాదు అని కేటీ-ఆర్ అన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు తెలంగాణకు ఏనాటికైనా శత్రువే బీజేపీ నేతలు సీఎం రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా మాట్లాడరు. కిషన్ రెడ్డి, బండి సంజయ్ రేవంత్ పై ఈగ వాలకుండా కాపాడుతున్నారని ఆయన ఆరోపించారు. ఇవాళ బీఆర్ఎస్ పార్టీ కొట్లాడుతున్నది మన కోసం కాదు,ప్రజల కోసం. టీ-ఆర్ఎస్ పుట్టు-క చరిత్రలో అనివార్య పరిస్థితిలో వచ్చింది. ఇవాళ కూడా బీఆర్ఎస్ అధికారం కోరుకోవడం తెలంగాణకు చారిత్రక అవసరం. కర్కశ కాంగ్రెస్ పాలన పీడ వదిలించుకోవాలంటే గులాబీ జెండాతోని అయితదని ప్రజలు గుర్తించారని కేటీ-ఆర్ పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయాం. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఒక్క సూర్యాపేట గెలిచింది. పార్లమెంట్‌లో ఓడిపోయాం. చాలా మంది అన్నారు అయిపోయింది వీళ్ల పని అని. పార్టీ మూతపడుతది అని మాట్లాడారు. ఒక ఫినిక్స్ పక్షిలాగా ఆకాశాన్ని అందుకునే విధంగా అద్భుతంగా తన పోరాట పటిమతో ముందుకు సాగుతదో.. అదే విధంగా ఇవాళ కదం తొక్కి అటు- కాంగ్రెస్‌కు, ఇటు- బీజేపీకి కాళరాత్రులు చూపెడుతున్న మీ అందరికి శిరస్సు వంచి నమస్కారం చేస్తున్నాం. మేం ఒక్క నిరసనకు పిలుపునిస్తే కేసులు పెట్టినా భయపడకుండా పోరాడుతున్న మీ అందరికీ హృదయపూర్వకంగా మనస్కారం చేస్తున్నా. మీరు గొప్ప పోరాటం చేస్తున్నారని కేటీఆర్ ప్రశంసల వర్షం కురిపించారు. సమావేశంలో జగదీశ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దంతేవాడ గుట్టలపై ఎన్కౌంటర్

చింతూరు మార్చి 20(నిఘా న్యూస్): చతిస్గడ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లా, సుకుమా, దంతివాడ జిల్లా సరిహద్దుల్లోని అడవుల్లో గురువారం ఉదయం ఏడు గంటల నుండి డి ఆర్ జి, సి ఆర్ పి ఎఫ్ బలగాలు సంయుక్తంగా మావోయిస్టులు సమావేశమయ్యారని తెలుసుకున్నారు. ఈ మేరకు ముప్పేట విస్తృత గాలింపు చర్యలు చేపట్టారు. బీజాపూర్, దంతేవాడ సరిహద్దుల్లోని గుట్టలపై మావోయిస్టులు పోలీసులను చూసి కాల్పులు ప్రారంభించారు. పోలీసులు కూడా కాల్పులు జరపడంతో 26 మంది మావోయిస్టులు అక్కడికక్కడే మృతి చెందారు. ఈ సంఘటనలో పొడియామి రాజు (35) ఒక డి ఆర్ జి జవాను వీరమరణం పొందాడు. సంఘటనా స్థలంలో ఓకే 47, ఆటోమేటిక్ ఆయుధాలు, మందు గుండు సామాగ్రి, భారీ ఎత్తున పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ విషయం ఇలా ఉండగా కాంకేర్, నారాయణపూర్ జిల్లా సరిహద్దుల్లో గంగలూరు, ఆంద్రి అడవుల్లో ఇదే రోజు జరిగిన మరోక ఎన్కౌంటర్లో నలుగురు మావోయిస్టులు మృతి చెందారు. రెండు సంఘటనలలోనూ మృతి చెందిన మావోయిస్టుల మృతదేహాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనను బీజాపూర్ జిల్లా ఎస్పీ జీతేంద్ర యాదవ్, బస్తర్ ఐజి సుందర్ రాజ్ పట్వా ధ్రువీకరించారు. కాల్పులు ఇంకా కొనసాగుతున్నట్లు, విస్తృత గాలింపు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఏడాది జనవరి నుండి ఇప్పటివరకు 90 మంది మావోయిస్టులు మూడు ఎన్కౌంటర్లలో మృతి చెందారు. కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా, చత్తీస్గడ్ ముఖ్యమంత్రి సాయి, డిప్యూటీ సీఎం శర్మ భద్రత దళాలను ప్రశంసించారు. 2026 మార్చ్ 31వ తేదీ వరకు దేశంలో మావోయిస్టులు అంతమవుతారని అమిత్ షా పేర్కొన్న అంశానికి ఈ ఎన్కౌంటర్ లు దోహదపడుతున్నాయి. లొంగిపోయిన మావోయిస్టులకు ప్రభుత్వం ద్వారా అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. మావోయిస్టుల కుటుంబాలకు,ఘర్ వాపసి, నినాదంతో మావోయిస్టుల కుటుంబాలకు తమ కుటుంబ సభ్యులు దళాల్లో ఉంటే లొంగి పోవాలని విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఒకపక్క విస్తృత గాలింపు చర్యలు నిర్వహిస్తూ, మరోపక్క మావోయిస్టుల లొంగు బాటు చర్యలు చేపడుతుంది. గురువారం సాయంత్రానికి ఎన్కౌంటర్ జరిగిన అనంతరం కూడా గాలింపు చర్యలు విస్తృతంగా చేపట్టడంతో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉండొచ్చని ఉన్నతాధికారులు తెలిపారు.

# బందీలను విడుదల చేయని హమాస్

గాజా మార్చి 20 (నిఘా న్యూస్): ఇజ్రాయెల్, హమాస్ ల మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో పశ్చిమాసియా మళ్లీ రణరంగంగా మారింది. ఇటీవల ఇజ్రాయెల్ జరిపిన భీకర దాడుల్లో 400 మందికి పైగా ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. తాజాగా టెల్అవీవ్ దళాలు మరోసారి వైమానిక దాడులతో విరుచుకుపడ్డాయి. ఈ దాడుల్లో అనేకమంది మృతి చెందినట్లు తెలుస్తోంది. గురువారం ఉదయం గాజాపై ఐడీఎఫ్ వైమానిక దాడులు చేసింది. ఈ దాడుల్లో దాదాపు 70 మంది మృతి చెందినట్లు స్థానిక అధికారులు తెలిపారు. ఇందులో ఓ మహిళతో సహా అనేక మంది చిన్నారులు ఉన్నట్లు- వెల్లడిరచారు. ఇక, ఇజ్రాయెల్ రక్షణమంత్రి కాట్జ్ గాజాకు తీవ్ర హెచ్చరికలు చేశారు. బందీలందరినీ తిరిగివ్వడానికి ఇదే చివరి అవకాశమని లేకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు. మరోవైపు నెట్జారిమ్ నడవాలో కొంత భూభాగాన్ని టెల్అవీవ్ స్వాధీనం చేసుకుంది. ఇక్కడినుంచి పాలస్తీనావాసుల కదలికలను నియంత్రించే వెసులుబాటు- దానికి దక్కింది. గాజాపై ఇజ్రాయెల్ భీకర దాడులు చేసింది. ఈ దాడుల్లో 400 మందికి పైగా మృతిచెందగా అనేకమంది గాయపడ్డారు. మృతుల్లో చిన్నారులు, మహిళలే ఎక్కువమంది ఉన్నారు. ఇజ్రాయెల్- హమాస్‌ల మధ్య తొలిదశ కాల్పుల విరమణ ఒప్పందం ముగిసిన సంగతి తెలిసిందే. ఈ ఒప్పందంలో మార్పులు చేయడానికి హమాస్ తిరస్కరించడంతోనే దాడులకు ఆదేశించానని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు తెలిపారు. బందీలను విడుదల చేయడానికి హమాస్ పదేపదే నిరాకరిస్తోందని, యుద్ధ లక్ష్యాలను సాధించడానికి గాజాలోని హమాస్ స్థావరాలే లక్ష్యంగా ఐడీఎఫ్ దాడులు చేస్తోందని ఆయన ఎక్స్‌లో పోస్టు చేశారు. ఇజ్రాయెల్ ఇప్పటినుంచి హమాస్‌కు వ్యతిరేకంగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ దాడులను హమాస్ తీవ్రంగా ఖండించింది. టెల్అవీవ్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించి బందీల ప్రాణాలను ప్రమాదంలో పడేసిందని పేర్కొంది. ఇందుకు తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తోందని మిలిటెంట్ సంస్థ హెచ్చరించింది.

# బెట్టింగ్ యాప్స్‌లో రానా, విజయ్ దేవరకొండ, ప్రకాశ్ రాజ్‌లపై కేసు

హైదరాబాద్ మార్చి 20(నిఘా న్యూస్): బెట్టింగ్ యాప్స్ వ్యవహారంలో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఆ యాప్‌లను ప్రమోట్ చేసిన వారిలో ఉన్న ప్రముఖ నటీనటులపై మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. నటీనటులు, సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లు సహా మొత్తం 25 మంది ఈ జాబితాలో ఉన్నారు. సినీ ప్రముఖుల జాబితాలో రానా దగ్గుబాటి, విజయ్ దేవరకొండ, ప్రకాశ్‌రాజ్, మంచు లక్ష్మి, ప్రణీత, నిధి అగర్వాల్ ఉన్నారు. సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లలో అనన్య నాగళ్ల, సిరి హనుమంతు, శ్రీముఖి, వర్షిణి సౌందరరాజన్, వాసంతి కృష్ణన్, శోభా శెట్టి, అమృత చౌదరి, నయని పావని, నేహా పఠాన్, పండు, పద్మావతి, ఇమ్రాన్‌ఖాన్, విష్ణు ప్రియ, హర్ష సాయి, బయ్యా సన్నీ యాదవ్, యాంకర్ శ్యామల, టేస్టీ తేజ, రీతూ చౌదరి, బండారు సుప్రీత ఉన్నారు. మియాపూర్ వాసి ప్రమోద్ శర్మ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.దాదాపు 25 మందిపై సైబారాబాద్‌కి చెందిన మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసి యువతను చెడగొడుతున్నారని మియాపూర్‌కి చెందిన ప్రమోద్ శర్మ అనే వ్యక్తి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ ప్రమోషన్లను అరికట్టేందు కు పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని కోరారు. ఫిర్యాదును స్వీకరించిన మియాపూర్ పోలీసులు.. బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసిన ప్రముఖ తెలుగు నటులు రానా దగ్గుబాటితో పాటు మంచు లక్ష్మి, విజయ్ దేవరకొండ, ప్రకాశ్‌రాజ్, ప్రణీత, శ్రీముఖి, రీతూ చౌదరి, యాంకర్ శ్యామల, అనన్య నాగళ్ల తదితరులపై కేసు నమోదు చేశారు.

# మిస్ వరల్డ్ పోటీలకు... హైదరాబాద్ ఆతిథ్యం

మొదటి పేజీ తరువాయి...

తెలంగాణలోని పలు పర్యాటక ప్రాంతాలను సందర్శించనున్నారు. తెలంగాణ సంస్కృతి, వారసత్వ సంపద, అభివృద్ధిని వీరు ప్రపంచానికి తెలియజేయనున్నారు. మిస్ వరల్డ్ పోటీలపై మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ మిస్ వరల్డ్ పోటీని హైదరాబాద్‌లో నిర్వహించడం గర్వంగా ఉందన్నారు.ఈక్రమంలో బేగంపేట్ టూరిజం ప్లాజాలో గురువారం మిస్ వరల్డ్ పోటీలకు చెందిన ప్రీ ఈవెంట్ ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణా రావు, టీ-జీటీడీసీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, టూరిజం సెక్రటరీ స్మితా సబర్వాల్, మిస్ వరల్డ్ లిమిటెడ్ సీఈఓ జూలియా మోర్లీ, 2024 ప్రపంచ సుందరి క్రిస్టినా పిజ్కోవా, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మీడియాతో మాట్లాడారు. హైదరాబాద్‌లో జరిగే మిస్ వరల్డ్ పోటీలకు 140 దేశాల నుంచి అందాల భామలు వస్తారని తెలిపారు. ఇది మహిళా సాధికారతకు అద్దం పట్టే సంబరాలు అని, ప్రపంచ దేశాల నుంచి రాబోయే అతిథులకు తెలంగాణ సంస్కృతిని పరిచయం చేసేందుకు ఇదొక గొప్ప అవకాశం అని ఆయన వ్యాఖ్యానించారు. హైదరాబాద్ ఇప్పటికే ధనిక నగరాల్లో ఒకటిగా పేరు తెచ్చుకుంది, ఈ పోటీలతో అంతర్జాతీయంగా మరింత గుర్తింపు పెరుగుతుందని అన్నారు. తెలంగాణ కొత్త రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత ప్రపంచ వేదికపై తక్కువగా ప్రాచుర్యం పొందింది. కానీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజన్‌తో మిస్ వరల్డ్ 2025 పోటీలను హైదరాబాద్‌లో నిర్వహించేందుకు అవకాశం లభించింది. ఇది రాష్ట్రం యొక్క బ్రాండ్ ఇమేజ్‌ను పెంచేందుకు సహాయపడనుంది. కొంతమంది ఈ ఈవెంట్‌ను రాజకీయ కోణంలో చూస్తున్నా, ఇలాంటి అంతర్జాతీయ వేడుకలు రాష్ట్ర ఆదాయాన్ని పెంచేందుకు, తెలంగాణ సంపదను ప్రపంచానికి పరిచయం చేయడానికి ఉపయోగపడతాయని మంత్రి స్పష్టం చేశారు. ఈ పోటీల్లో పాల్గొనే వారితో పాటు వేలాది మంది దేశ విదేశాలకు చెందిన వారు తెలంగాణకు వస్తారని అన్నారు. ఈ వేదిక వల్ల నిరంతరంగా పర్యాటక రంగానికి సంబంధించి రాబడి పెరుగుతుందని తెలిపారు. ప్రపంచ పర్యాటకులను ఆకర్షించగలమని అన్నారు. మిస్ వరల్డ్ పోటీలకు రూ.54 కోట్లు పెట్టుబడి పెట్టామని చెప్పారు. అందులో సగమే ప్రభుత్వం కేటాయిస్తుందని, మరో సగం ప్రమోటర్‌ల నుంచి సేకరిస్తామని స్పష్టం చేశారు. ఇది చరిత్రాత్మక కార్యక్రమమని.. సంస్కృతి, సంప్రదాయాలకు తెలంగాణ నెలవు అని వ్యాఖ్యానించారు. మహిళల అంతః సౌందర్యాన్ని సెలబ్రేట్ చేయడం మిస్ వరల్డ్ పోటీల ఉద్దేశమని అన్నారు. సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర గొప్పదని మంత్రి జూపల్లి కృష్ణారావు చెప్పారు. తెలంగాణలో మహిళలకు అన్ని రంగాల్లో ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. ప్రపంచానికి తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, ఆహారం, పర్యాటక అందాలను తెలియజేసేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడుతాయని చెప్పుకొచ్చారు. సౌత్ కొరియా స్క్విడ్ గేమ్, బీటీ-ఎస్ బ్యాండ్ లాంటివి దేశ ఎకానమీకి ఎంతో ఉపయోగపడ్డాయని వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా తెలంగాణ పేరు ప్రఖ్యాతులతో పాటు ఆర్థికంగానూ వృద్ధి సాధిస్తుందని భావిస్తున్నామని చెప్పారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు, ప్రపంచ స్థాయి పెట్టుబడులు ఆకర్షించేందుకు ఇది మంచి అవకాశమని తెలిపారు రాష్ట్ర ఆదాయం కూడా పెరుగుతుందన్నారు. ఈ అందాల పోటీలను మహిళా సాధికారతకు ప్రతీకగా చూడాలని చెప్పారు. ప్రభుత్వాన్ని విమర్శించేందుకు, రాజకీయ కోణంలో ఈ పోటీలను చూడటం సరికాదని మంత్రి జూపల్లి కృష్ణారావు హితవు పలికారు. బేగంపేట్ టూరిజం ప్లాజాలో గురువారం జరిగిన ప్రీ ఈవెంట్ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో 2024 ప్రపంచ సుందరి క్రిస్టినా పిజ్కోవా పాల్గొని సందడి చేశారు. నమస్తే ఇండియా అంటూ 2024 ప్రపంచ సుందరి క్రిస్టినా పిజ్కోవా పలకరించింది. అతిథులు చాలా గొప్పగా స్వాగతం చెప్పారని అన్నారు. తన ప్రయాణంలో, తన హృదయంలో భారతదేశానికి చాలా ప్రాధాన్యత ఉందని తెలిపారు. భారత కల్చర్, ఆర్ట్స్ చాలా గొప్పగా ఉంటాయని వివరించారు. భారతదేశం చాలా ఇన్‌స్పైరింగ్ అని తెలిపారు. భారత్ విలువలను బోధిస్తుందని భిన్నత్వంలో ఏకత్వానికి ఎంతో గొప్ప భావన ఉందని చెప్పుకొచ్చారు. ఎన్నో భాషలు ఉన్నా అంత ఒక్కటిగా ఉండటం భారతదేశం స్ఫూర్తి అని తెలిపారు. మిస్ వరల్డ్ పోటీలు కూడా అంతే భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక అని చెప్పారు. యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని సందర్శించడం మంచి అనుభూతిని ఇచ్చిందని క్రిస్టినా పిజ్కోవా పేర్కొన్నారు. తెలంగాణ త్రిలింగ దేశంగా ప్రాముఖ్యత కలిగిందని తెలంగాణ పర్యాటకశాఖ కార్యదర్శి స్మితా సభర్వాల్ తెలిపారు. ఈ ప్రాంతానికి 2,500 ఏళ్ల చరిత్ర ఉందని ఉద్ఘాటించారు. రాష్ట్రం ఏర్పడిన 11 ఏళ్లలో ఎంతో వృద్ధి సాధించామని చెప్పారు. రామప్ప, వేయి స్థంభాల ఆలయం, చార్మినార్, గోల్కొండ కోట లాంటి ఎన్నో గొప్ప కట్టడాలు ఇక్కడ ఉన్నాయని అన్నారు. మే నెలలో జరుగనున్న మిస్ వరల్డ్ పోటీలను తెలంగాణ సంస్కృతి ప్రతిభింభించేలా నిర్వహించనున్నామని చెప్పారు. మెడికల్ టూరిజంలో తెలంగాణకు ఎంతో ప్రాముఖ్యత ఉందని అన్నారు. సినిమా, ఆహార రంగాల్లో తెలంగాణకు పెట్టింది పేరని చెప్పారు. అత్యంత సురక్షిత పర్యాటక ప్రాంతం తెలంగాణ అని స్మితా సభర్వాల్ పేర్కొన్నారు.

## మల్లాపూర్ లో కాంగ్రెస్ నేతల సంబరాలు



**మల్లాపూర్, మార్చి 20 (నిఘా న్యూస్):** మల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయి కిరణ్ గౌడ్ ఆధ్వర్యంలో బీసీ లకు 42శాతం రిజర్వేషన్ బిల్, ఎస్ సి బిల్లులు ఆమోదం పొందిన సందర్భంగా సందర్భంగా గురువారం మల్లాపూర్ ఎలిఫెంట్ సర్కిల్ వద్ద కాంగ్రెస్ నేతలు సంబరాలు జరుపుకున్నారు. ముఖ్య అతిధిగా ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి పాల్గొని జ్యోతిరావు పూలే, బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి విగ్రహాలకు పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాలనీ కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకురాలు, ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీ, యూత్ కాంగ్రెస్ ఎన్ ఎస్ యు ఐ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దేవాలయ అభివృద్ధికి దాతలు సహకరించాలి

### శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయ కమిటీ విజ్ఞప్తి



**అంబర్ పేట్, మార్చ్ 20 (నిఘా న్యూస్):** గోల్నాక శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయ అభివృద్ధికి దాతలు సహకరించాలని దేవాలయ కమిటీ ఉపాధ్యక్షుడు కలిదిండి రామారాజు, కోశాధికారి రంగంపల్లి సంతోష్ కుమార్ లు విజ్ఞప్తి చేశారు. గురువారం దేవాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ దేవాలయానికి సంబంధించి కొన్ని నిర్మాణ పనులు చేపట్టాలని కమిటీ నిర్ణయించిందన్నారు. ఫ్లోరింగ్, ట్యాంక్ నిర్మాణంతో పాటు పలు పనులు చేపట్టాల్సి ఉందన్నారు. అయితే దీనికి కావాల్సిన నిధులు కమిటీ వద్ద లేవని పేర్కొన్నారు. దాతలు ముందుకు వచ్చి తమకు తోచిన రీతిలో ఆర్థిక సహాయాన్ని అందించి దేవాలయ అభివృద్ధికి సహకరించాలని వారు కోరారు. అదేవిధంగా ప్రతి గురువారం దేవాలయంలో నిర్వహించే అన్నదాన కార్యక్రమానికి సైతం దాతలు వస్తు, ధన రూపంలో సహాయాన్ని అందించాలన్నారు. సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తులసి నగర్ బ్రాంచ్ అకౌంట్ నెంబర్ 3493214248 ద్వారా దాతలు ఆన్ లైన్ లో తమకు తోచిన రీతిలో సహాయాన్ని అందించాలని వారు విజ్ఞప్తి చేశారు.

## పెండింగ్ కేసులను సత్వరమే పరిష్కరించాలి

### హుస్నాబాద్ డివిజన్ పోలీస్ అధికారులతో సిపి సమీక్ష



**సిద్దిపేట, మార్చ్ 20 (నిఘా న్యూస్):** జిల్లాలో సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న కేసులపై దృష్టి సారించి తక్షణమే పరిష్కరించాలని పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.అనురాధ కోరారు. జిల్లా కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షల సందర్భంగా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. దొంగతనాల నివారణ గురించి ప్రత్యేక చర్యలు చేపట్టాలి రాత్రి సమయాలలో బ్లూ కోల్ట్స్, పెట్రో కార్ అధికారులు సిబ్బంది నిరంతరం విధులు నిర్వహించాలి. డయల్ 100 కాల్స్ పై అలసత్వం వహించవద్దు. నాన్ బేలబుల్ వారెంట్ ఎన్ బి డబ్ల్యు ఎస్, సాధ్యమైనంత త్వరగా ఎగ్జిక్యూట్ చేయాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల గురించి రోడ్ సేఫ్టీ కమిటీ, సంబంధిత డిపార్ట్మెంట్ అధికారులతో రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను సందర్శించి నివారణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, హుస్నాబాద్ ఏసిపి సతీష్, హుస్నాబాద్ సీఐ శ్రీనివాస్, చేర్యాల సిఐ శ్రీను, ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ రామకృష్ణ, ఏఓ యాదమ్మ, సూపరింటెండెంట్ మమ్మద్ ఫయాజుద్దీన్, హుస్నాబాద్ డివిజన్ ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.తదితరులు పాల్గొన్నారు.

## భక్తుల ఇంటికి భద్రాచలం తలంబ్రాలు

### వరంగల్ 2 డిపో,మేనేజర్ జోత్స్న



**ఏటూరు నాగారం, మార్చి 20 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో భద్రాచలంలో త్వరలో జరగనున్న శ్రీ సీతారామ చంద్ర స్వామి కళ్యాణ మహోత్సవానికి వెళ్లలేని భక్తులు స్వామివారి తలంబ్రాలు బుకింగ్ చేసుకునే అవకాశం కల్పించినట్టు వరంగల్ 2,డిపో మేనేజర్ వి.జోత్స్న ఒక ప్రకటనలో తెలిపారు. కళ్యాణ మహోత్సవ అనంతరం స్వామివారి తలంబ్రాల కొరకు భక్తులు ములుగు జిల్లా ఏటూరు నాగారం మండలం కంట్రోలర్ చల్లా శ్రీనివాస్ సెల్ నెంబర్.9441991706 ని సంప్రదించి రూపాయలు 151/- చెల్లించి బుక్ చేసుకొని రసీదు పొందగలరని, కార్గో ఏజెంట్ ద్వారా బుక్ చేసుకున్న వారి ఇంటికి వెళ్లి తలంబ్రాలను అందజేయడం జరుగుతుందని డిపో మేనేజర్ జ్యోత్స్న తెలిపారు.కాగా భద్రాది కళ్యాణ మహోత్సవానికి వెళ్లలేని భక్తులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని ఈ సందర్భంగా భక్తులను ఆమె కోరారు.

# చిలుకా నగర్ లో అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే



**చిలుకా నగర్, మార్చి 20 (నిఘా న్యూస్):** చిల్కానగర్ డివిజన్ లో సుమారు కోటి రూపాయల వ్యయంతో చేపడుతున్న అభివృద్ధి పనులకు ఉప్పల్ శాసన సభ్యులు బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ బన్నాల గీతతో కలిసి ముఖ్య అతిథులుగా విచ్చేసి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు.బ్యాంక్ కాలనీలో సుమారు 80 లక్షల రూపాయల వ్యయంతో స్ట్రాం వాటర్ డ్రైన్ పైప్లైన్ పనులకు,కళ్యాణపురి ఇందిరా నగర్ కాలనీలో నూతన బోరు, మోటార్ పనులకు శంకుస్థాపన చేశారు.హైకోర్టు కాలనీ నుండి కావేరి నగర్ కల్వర్టు వరకు మేజర్ నాలా డిసిల్టింగ్ పనులను ప్రారంభించారు. చిల్కానగర్ గుట్టపై, బ్రహ్మంగారి ఆలయం ఎదురుగా, నార్త్ కళ్యాణ్ పూరీ పార్క్ లో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ లను ప్రారంభించారు.అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ చిలుకానగర్ డివిజన్ లో బస్తీలలో, కాలనీలలో అన్ని ప్రాంతాల అభివృద్ధి సమానంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. డివిజన్ లో మౌలిక సదుపాయాలు స్ట్రాం వాటర్ డ్రైన్ పైప్ లైన్లు, సీసీ రోడ్లు, ఓపెన్ జిమ్ లు, సీవరేజ్ లైన్లు ప్రణాళికా బద్ధంగా పూర్తి చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని తెలిపారు. చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రతినిత్యం ప్రజలతో మమేకమై తిరుగుతూ కాలనీలలో బస్తీలలో అధికారులతో కలిసి పర్యటిస్తూ డివిజన్ లోని 80 శాతం పనులను పూర్తి చేశారని అభినందించారు. అనంతరం కార్పొరేటర్ గీత మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్ లో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సహకారంతో పెద్ద ఎత్తున నిధులు వెచ్చించి అన్ని ప్రాంతాలకు సమన్యాయం చేస్తూ ఎన్నికలలో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని ఒక్కొక్కటిగా పూర్తి చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డి ఈ.వెన్నెల గౌడ్, ఏ ఈ. రాధిక, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాలు, వివిధ కాలనీల అధ్యక్ష కార్యదర్శులు, కాలనీ సభ్యులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జాతీయస్థాయి కోకో జట్టుకు ఎంపికైన తులసి



**పెదపూడి, మార్చి 20 (నిఘా న్యూస్):** కాకినాడ జిల్లా అనపర్తి నియోజకవర్గం పెదపూడి మండలం గొల్లలమామిడాడ ద్వారంపూడి కాశీరత్నం జిల్లా ప్రజా పరిషత్ బాలిక ఉన్నత పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్ గ్రేడ్ 2 గా పని చేస్తున్న కోరుమల్లి తులసి ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ గేమ్స్ జాతీయస్థాయి కోకో జట్టుకు ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్తి వెంకట్ రెడ్డి పాత్రికేయులకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 19వ తేదీ నుండి 24వ తేదీ వరకు జరిగే ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ గేమ్స్ మీట్ లో ఆంధ్రప్రదేశ్ తరపున ఖోఖో జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నారని ఆంధ్రప్రదేశ్ లోని వివిధ ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్న లక్షలాది మంది ప్రభుత్వ ఉద్యోగులు పోటీపడే క్రీడా పోటీలలో నేషనల్ ఖోఖో టీంకు ఎంపిక కావడం పట్ల సంతోషం వ్యక్తపరిచారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతం నుండి వెళ్లి విజయవాడలో జరిగిన రాష్ట్రస్థాయి క్రీడా పోటీలలో ఎంపికై జాతీయ ఖోఖో జట్టులో స్థానం సంపాదించడం ఆంధ్రప్రదేశ్ మహిళా ఉద్యోగులకే గర్వకారణం అని ప్రశంసించారు. అనంతరం జిల్లా విద్యాశాఖఅధికారి పిల్లి రమేష్, కాకినాడ డివిజన్ డివైఈవో ఎన్. వెంకటేశ్వర రావు, పెదపూడి ఎంఈఓ 1 సత్యనారాయణ, ఎంఈఓ 2 సి వి వి సత్యనారాయణ పేరెంట్స్ కమిటీ ఛైర్ పర్సన్ వల్లు రోషిణి, దాతలు ద్వారంపూడి సుబ్బారెడ్డి (రెడ్డిబాబు మోటార్స్ , కర్ణాటక పౌల్ట్రీ ఫెడరేషన్ వైస్ చైర్మన్, ఆల్ ఇండియా ఫుడ్ కమిటీ మెంబెర్ సత్తి త్రినాథరెడ్డి, కొవ్వూరి రామిరెడ్డి (మురళి), ద్వారంపూడి జగదీశ్వర రెడ్డి, ద్వారంపూడి వెంకట రెడ్డి, శ్రీ ద్వారంపూడి విశ్వనాథరెడ్డి, కూటమి నాయకులు తమలంపూడి శివరామారెడ్డి,జుత్తుక కృష్ణ సూర్యకుమారి దంపతులు, ఆర్.నాగు, జుత్తుక సూరిబాబు గ్రామ పెద్దలు, పలువురు క్రీడాకారులు తులసి ని అభినందించారు.

# పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు

### కరీంనగర్ పోలీసు కమీషనర్ గౌస్ ఆలం



**కరీంనగర్, మార్చి 20 (నిఘా న్యూస్):** కరీంనగర్ పోలీసు కమీషనరేట్ పరిధిలో జరిగే పదవ తరగతి పరీక్షల నేపథ్యంలో ఆయా పరీక్షా కేంద్రాల వద్ద నేటి నుండి ఏప్రిల్ నెల 4వ తేదీ వరకు సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్, యాక్ట్ -2023 భారతీయ నాగరిక్ సురక్షా సంహిత, అమలులో వుంటుందని కరీంనగర్ పోలీసు కమీషనర్ గౌస్ ఆలం ఒక ప్రకటనలో తెలిపారు. దీనికి సంబందించిన ఉత్తుర్వులు గురువారం వెలువడ్డాయి. ఈ ఉత్తుర్వుల ప్రకారం పదవ తరగతి పరీక్షల సందర్భంగా పరీక్ష కేంద్రాలకు ఐదు వందల మీటర్ల దూరం వరకు ఇద్దరికి మించి గుంపులుగా వుండరాదని సూచించారు. అదేవిధంగా ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఉరేగింపులు, ధర్నాలు, ప్రచారాలు నిర్వహించరాదని పేర్కొన్నారు. పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, మూసివేయాలని సూచించారు. పరీక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు కరీంనగర్ పోలీసు కమీషనర్ తెలిపారు. ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. అదేవిధంగా ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పోలీస్ పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు నిఘాను నియమించి సమాచారం సేకరించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కరీంనగర్ పోలీసు కమీషనర్ తెలిపారు.

# ఎస్సీ బీసీ బిల్లు చారిత్రాత్మకం



### ముఖ్యమంత్రి రేవంత్, మంత్రుల చిత్ర పటాలకు పాలాభిషేకం

**నిజాంపేట్, మార్చ్ 20 (నిఘా న్యూస్):** సంగారెడ్డి జిల్లా గురువారం ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత బీసీలకు రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టడం తెలంగాణ అసెంబ్లీలో ప్రతిష్టాత్మకమైనదని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్యకర్తలు ముఖ్యమంత్రి మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో బీసీలకు (42శాతం) రిజర్వేషన్ కల్పించినందుకు తెలంగాణలో ఓబీసీ రిజర్వేషన్ పెంచుతామని ఇచ్చిన ఆమని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిందని అదేవిధంగా శాస్త్రీయంగా ఓబీసీల సంఖ్య (42శాతం) రిజర్వేషన్ బిల్లును అసెంబ్లీలో ప్రవేశ పెట్టడం చాలా సంతోషకరమని అదేవిధంగా ఎస్సీ వర్గీకరణ బిల్లుకు ఆమోదం తెలపడం శుభ పరిణామం అని అన్నారు. యువ వికాస పథకం ప్రారంభించారన్నారు. ఈ పథకం ద్వారా షెడ్యూల్ కులాలు ఎస్సీ ఎస్టీ, బిసి మైనార్టీ యువతకు స్వయం ఉపాధి అందిస్తుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాజవ్ యువ వికాస్ పథకంలో భాగంగా అన్ని కులాల వారికి స్వయం ఉపాధి కల్పించేందుకు నాలుగు లక్షల వరకు ఆర్థిక సాయం అందిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎంపిటిసి లింగారెడ్డి కాంగ్రెస్ సీనియర్ రాధాకృష్ణ మాజీ ఎంపిటిసి రాములు మాజీ ఎంపిటిసి మన్నె కృష్ణ కాంగ్రెస్ యూత్ ప్రధాన అధ్యక్షులు శ్రీకాంత్ నారాయణరెడ్డి జింకల వెంకటేశం కాలే చరణ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు పండు కిష్టయ్య ప్రవీణ్ గౌడ్ బలరాం సుదర్శన్ శ్రీను లక్ష్మణ్ సంగయ్య బేతయ్య రాజు సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# రామంతపూర్ లో కాంగ్రెస్ నేతల సంబరాలు



**రామంతాపూర్, మార్చి 20 (నిఘా న్యూస్):** పి సి సి అధ్యక్షుడు బొమ్మకు మహేష్ కుమార్ గౌడ్ పిలుపుమేరకు రామంతపూర్ డివిజన్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మొహమ్మద్ రఫీక్ ఆధ్వర్యంలో తెలంగాణలో బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణలకు రిజర్వేషన్. కల్పిస్తూ అసెంబ్లీలో రెండు బిల్లులు ఆమోదం చేసిన సందర్భంగా గురువారం రామంతపూర్ పెద్ద చెరువు వద్ద అంబేద్కర్ విగ్రహం జ్యోతిరావు పూలే విగ్రహాలకు పాలాభిషేకం చేసి సంబరాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి పిసిసి ప్రతినిధి మహమ్మద్ తోఫిక్, ఉప్పల్ ఏ బ్లాక్ ప్రధాన కార్యదర్శి సుర్వి మురళి గౌడ్, తబిడబోయిన గిరిబాబు, వల్లపు శ్రీకాంత్ యాదవ్, జలీల్ పాషా, నామ్ రాజిరెడ్డి, ఉపేందర్ రెడ్డి, సందీప్ భాస్కర్, బెస్త భాస్కర్, పూస సత్తయ్య, మొగిలి లింగం, గరిక సుధాకర్, ముత్యాల జంగయ్య, ముత్యాల బాబు, సతీష్ గౌడ్, లఘుసాని శ్రీనివాస్ గౌడ్, అజ్మత్ పాషా, మిట్టు గౌడ్, సచిన్, బుల్లెట్ అశోక్, శాగ శ్రీధర్, శంకర్ గౌడ్, సీమకళ్ల జంగయ్య, అరుణ్, సాయి, సంధ్యారాణి, గాయత్రి, మంగ, శోభ, అంబికా, లత, శ్రీలత, అబ్దుల్ మట్టిన్, జిల్లు, గొలుసుల స్వామి, కెసిఆర్ నగర్ అధ్యక్షులుస్వామి, అశోక్, విగ్నేష్, కాశమల్ల శంకర్, చింటూ, బెస్ట్ అశోక్ పూస, యూత్ కాంగ్రెస్ చిన్న బాలరాజ్, సూరి ఐకాన్, సుధాకర్, రాజు, ముత్యాల లక్ష్మణ్, నాగ మల్లయ్య,సాయి తదితరులు పాల్గొన్నారు.


## శుచి,శుభ్రత పాటిస్తేనే హొటల్స్ కు ఆదరణ

### మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు



**మల్కాజిగిరి, మార్చ్ 20 (నిఘా న్యూస్):** హొటల్స్ నిర్వాహకులు శు చి,శుభ్రత పాటిస్తూ నాణ్యమైన ఫుడ్ అందించిన ప్పుడే వాటికి ఆదరణ లభిస్తుందని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. బుధవారం రాత్రి అనంద్ బాగ్, బండచెరువు సమీపంలో గల్లి దాబాను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మైనంపల్లి హన్మంతరావు మాట్లాడుతూ భిన్న రకాలైన టేస్టీ ఫుడ్ అందిస్తే దాబా వ్యాపారానికి వినియోగ దారుల ఆదరణ మరింతగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు దినేష్ రెడ్డి, మహేందర్ రెడ్డి,నరేందర్ రెడ్డి, కందడి అంజిరెడ్డి, కార్పొరేటర్ వై.ప్రేమ్ కుమార్,నాయకులు శ్రీనివాస్, వినోద్ యాదవ్, సంపత్ గౌడ్,ఉమేష్ సింగ్, రాందాస్ సంతోష్ ముదిరాజ్, ఆగమయ్య, రాంచందర్, బాబు, సత్య నారాయణ,ఫరీద్ తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆత్మబంధువు సీఎం రేవంత్ రెడ్డి



**మౌలాలి, మార్చి 20 (నిఘా న్యూస్):** 30 సంవత్సరాలుగా సాధ్యం కాదు ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సీఎం రేవంత్ రెడ్డి తోనే సాధ్యమైందని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా డా. బిఆర్.అంబెడ్కర్ విగ్రహానికి, మహాత్మా జ్యోతిరావు పూలే, విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నెమలి అనిల్ కుమార్ ,మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయి కిరణ్ గౌడ్ ,హెచ్ బి కాలనీ మీర్పేట్ డివిజన్ అధ్యక్షుడు పోలే పాక అంజయ్య, బొంగోని ఉమేష్ గౌడ్ దంతురి రాజు , పీజీ. సుదర్శన్,శ్రీకాంత్ రెడ్డి , ఎస్ వి. కిట్టు , శ్రీనివాస్ రెడ్డి ,శ్రీనివాస్, ఉదయ్ కిరణ్ ,పర్వతాలు, కోయగూర బాలరాజ్ ,మక్తల బాలరాజ్ ,జెమిలా బేగం, రోజా జ్యోతి,జోష్ విక్టర్ , ఫాసుదిన్ , వర్మ , మహేష్, నాయక్, సురేష్ గౌడ్, నవీన్, జెమిని, శ్రీకాంత్ గుప్తా, సమ్మయ్య, వేణు, నిక్కి, రమేష్, మల్లేష్, లాజూర్, అనిల్ గుప్తా, మహేందర్ , హర్ష రెడ్డి, శ్రవణ్ గౌడ్, నరేందర్,సంపత్, సాయి తేజ,కోరుకుప్పల సురేష్,నరేందర్,రాజు,టిల్లు,సోనీ,నజ్మా,జానీ,శైలజ,మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకం పెరిగేలా వైద్య సేవలు

### జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నారాయణపేట, మార్చ్ 20 (నిఘా న్యూస్):** ప్రభుత్వ ఆస్పత్రులలో రోగులకు మెరుగైన సేవలు అందించాలి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్. ప్రభుత్వ ఆసుపత్రి పై నమ్మకం ఉంచి ఆసుపత్రికి వచ్చే రోగులకు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి మెరుగైన సేవలందించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. గురువారం దామరగిద్ద ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని అన్ని వార్డులను కలెక్టర్ పరిశీలించారు. మందుల నిల్వ రిజిస్టర్, వైద్య సిబ్బంది హాజరు రిజిస్టర్ ను తనిఖీ చేశారు. వైద్య సిబ్బంది సకాలంలో హాజరై రోగులకు సేవలు అందించాలని ఆదేశించారు. అసత్రిలో నిల్వ ఉంచిన మందులను, వ్యాక్సిన్లను ఆమె పరిశీలించారు. ఆస్పత్రికి వచ్చిన రోగులతో కలెక్టర్ మాట్లాడి వారికి అంది వైద్య సదుపాయాలపై ఆరా తీశారు. ఇన్ పేషెంట్ వార్డులో చికిత్స పొందుతున్న వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఇటీవలే కుటుంబ తగాదాల వల్ల చెవికి గాయమై చికిత్స కోసం ఆసుపత్రికి వచ్చిన దామర గిద్ద మండల కేంద్రానికి చెందిన వివాహితతో కలెక్టర్ మాట్లాడారు. నిబంధనల ప్రకారం బాధితురాలికి తగిన న్యాయం, సాయం చేయాలని అక్కడే ఉన్న సఖీ కేంద్ర నిర్వాహకురాలు క్రాంతి రేఖకు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ సౌభాగ్య లక్ష్మి, తహాసిల్దార్ జలీల్, ఎంపీడీవో సాయి లక్ష్మి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శనిగరం జెడ్పి పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్

### ప్రారంభించిన జిల్లా కలెక్టర్ మనుచౌదరి



**సిద్దిపేట, మార్చి 20 (నిఘా న్యూస్):** ఆరు నెలల క్రితం ఈ స్కూల్ కి వచ్చినప్పుడు టిఎస్ ఐజి డైరెక్టర్ తో మాట్లాడి సేల్స్ ఫోర్సెస్ సంస్థ, నిర్మాన్ ఎన్జిఓ సంస్థ సహకారంతో 20 లక్షల రూపాయలతో కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ మను చౌదరి అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఈ క్యాంప్యూటర్ ల్యాబ్ ద్వారా విద్యార్థులు అధికంగా లబ్ది పొందేలా బోధన జరగాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులు మీకు వచ్చిన ఈ సదవకాషాన్ని సద్వినియోగం చేసుకోవాలని, మీకు ఉన్న ఇబ్బందులను పక్కన పెట్టి పెద్ద పెద్ద లక్ష్యాలను నిర్దేశించుకొని దాన్ని సాధించేందుకు కృషి చేయాలని, అర్థం కానపుడు ఖచ్చితంగా టీచర్స్ కు ప్రశ్నలు వేసి తెలుసు కోవాలన్నారు. పరీక్షలలో మార్కులు ముఖ్యం కాదు సబ్జెక్ట్ ను సంపూర్ణంగ అర్థం చేసుకోని నాలాడ్జ్ పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, హుస్నాబాద్ ఆర్డిఓ రామ్మూర్తి, కోహెడ తహసీల్దార్ సురేఖ, ప్లానింగ్ అండ్ ఎంఐఎస్ కో ఆర్డినేటర్ రామస్వామి, ఎంఈఓ పద్మయ్య, పాఠశాల హెచ్ఎం సరళ, తెలంగాణా సోషల్ ఇంపాక్ట్ గ్రూప్ డైరెక్టర్ అర్చన సురేష్, కిరణ్మయి, మాధురి, పాఠశాల, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆత్మబంధువు సీఎం రేవంత్ రెడ్డి



**మౌలాలి, మార్చి 20 (నిఘా న్యూస్):** 30 సంవత్సరాలుగా సాధ్యం కాదు ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సీఎం రేవంత్ రెడ్డి తోనే సాధ్యమైందని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా డా. బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి, మహాత్మా జ్యోతిరావు పూలే, విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నెమలి అనిల్ కుమార్ ,మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయి కిరణ్ గౌడ్, హెచ్ బి కాలనీ మీర్పేట్ డివిజన్ అధ్యక్షుడు పోలే పాక అంజయ్య, బొంగోని ఉమేష్ గౌడ్ దంతురి రాజు, పీజీ. సుదర్శన్,శ్రీకాంత్ రెడ్డి, ఎస్ వి. కిట్టు, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్, ఉదయ్ కిరణ్ ,పర్వతాలు, కోయగూర బాలరాజ్, మక్తల బాలరాజ్, జెమిలా బేగం, రోజా జ్యోతి,జోష్ విక్టర్, ఫాసుదిన్, వర్మ, మహేష్, నాయక్, సురేష్ గౌడ్, నవీన్, జెమిని, శ్రీకాంత్ గుప్తా, సమ్మయ్య, వేణు, నిక్కీ, రమేష్, మల్లేష్, లాజుర్, అనిల్ గుప్తా, మహేందర్ , హర్ష రెడ్డి, శ్రవణ్ గౌడ్, నరేందర్,సంపత్, సాయి తేజ,కోరుకుప్పల సురేష్, నరేందర్,రాజు,టిల్లు,సోనీ,నజ్మా,జానీ,శైలజ, మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆటో ఢీకొని మహిళకు గాయాలు




**అంబర్ పేట్, మార్చ్ 20 (నిఘా న్యూస్):** గోల్నాక చౌరస్తాలో భర్తతో కలిసి రోడ్డు దాటుతున్న మహిళను వేగంగా వచ్చిన ప్యాసింజర్ ఆటో ఢీకొనడంతో ఆమె తీవ్రంగా గాయపడింది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. శాంతినగర్ కు చెందిన జయమ్మ ముదిరాజ్ (65), భర్త బాబురావుతో కలిసి గురువారం ఇంటికి వెళ్లేందుకు గోల్నాక చౌరస్తాలో రోడ్డు దాటుతుంది. అదే సమయంలో వేగంగా వచ్చిన ప్యాసింజర్ ఆటో ఆమెను బలంగా ఢీకొంది. ఈ ప్రమాదంలో తలకు తీవ్ర గాయమైన జయమ్మ అపస్మారక స్థితికి చేరుకుంది. కుటుంబ సభ్యులు ఆమెను చికిత్స నిమిత్తం ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.

## జిహెచ్ఎంసికి రూ.3,101 కోట్ల బడ్జెట్

### సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



**హిమాయత్ నగర్, మార్చ్ 20 (నిఘా న్యూస్):** అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ బిల్లు, ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం పొందడంతో పాటు జిహెచ్ఎంసికి బడ్జెట్ లో రూ. 3,101 కోట్లు కేటాయించినందుకు సంతోషం వ్యక్తం చేస్తూ హిమాయత్ నగర్ కార్పొరేటర్ మహాలక్ష్మి ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి గురువారం సాయంత్రం పాలాభిషేకం చేశారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ బడ్జెట్లో జిహెచ్ఎంసి కి రాష్ట్ర ప్రభుత్వం అత్యధికంగా నిధులు కేటాయించడం పట్ల కార్పొరేటర్ సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జి.రామన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం

**బాలాపూర్, మార్చ్ 20 (నిఘా న్యూస్):** బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బడంగ్పేట్ కేంద్రంలో విజయోత్సవ కార్యక్రమాలలో భాగంగా అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ బిల్లు, ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం సందర్భంగా మహేశ్వరం నియోజవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వల్లపు సుభాన్ యాదవ్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ శ్రేణులు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి మాజీ మేయర్ చిగిరింత పారిజాత, యెల్మేటి అమరేందర్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో చేయని విధంగా మన రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ కులగణన చేసి, సహెూసోపేతమైన నిర్ణయం తీసుకొని 42 శాతం బీసీ రిజర్వేషన్ తేవడం ద్వారా బీసీలకు సమానమైన వాటా దక్కిందని, మాదిగల చిరకాల స్వప్నం ఎబీసీడీ వర్గీకరణ కోసం గత 30 సంవత్సరాలుగా మందకృష్ణ మాదిగ సుదీర్ఘమైన పోరాట పటిమ, త్యాగాల వల్ల నేడు వర్గీకరణ ఆమోదం పొందిందని అది కేవలం కాంగ్రెస్ ప్రభుత్వానికే సాధ్యమని అన్నారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ ను రెండు రాష్ట్రాలుగా విభజించినా అందరం అన్నదమ్ముల్లా కలిసే ఉన్నామని, అదే మాదిరిగా మాల, మాదిగ సోదరులకు ఎవరికీ అన్యాయం జరగకూడదనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 30 ఏళ్ల ఉద్యమానికి స్వస్తి పలికారని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, ఎస్సీ సెల్ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బాల్ నింగని జంగయ్య, మాజీ



కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, బండారి మనోహర్, పెద్ద బావి సుదర్శన్ రెడ్డి, రాళ్ల గూడెం శ్రీనివాస్ రెడ్డి, ఎర్ర జైహింద్, మహేశ్వరం నియోజవర్గం ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ క్యారగారి శ్రీధర్, ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ తిరుమలేశ్, సీనియర్ నాయకులు పుట్టగల్ల జగన్, ఎస్సీ డిపార్ట్మెంట్ జిల్లా సెక్రటరీ భాను ప్రసాద్, బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మహిళా అధ్యక్షురాలు అమృత నాయుడు, బంగారి అశోక్, యాతం కుమార్ యాదవ్, ఎస్సీ డిపార్ట్మెంట్ వైస్ చైర్మన్ జంగిర్ల తిరుమలేష్, పుట్టగల భాస్కర్, సూర్ణగంటి విజయ్ కుమార్, బొమ్మలు దయాకర్, దాసరి ప్రభాకర్, బోల్లపల్లి కుమార్, చిత్రం మధు, బోడ యాదగిరి, మేకం రమేష్, చిర్ర కిషన్, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

# గజ్వేల్ ప్రజలను పట్టించుకోని కేసీఆర్

### తూప్రాన్ లో కాంగ్రెస్ నాయకుల పాదయాత్ర

**తూప్రాన్, మార్చి 20 (నిఘా న్యూస్):** తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలోని కాంగ్రెస్ ముఖ్య నాయకులు, మాజీ కౌన్సిలర్లు గజ్వేల్ లో నిర్వహించిన పాదయాత్ర కార్యక్రమానికి హాజరైనారు. ఈ పాదయాత్ర గ నుండి మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావును గజ్వేల్ నియోజకవర్గ ప్రజలు ఆయనను గెలిపించారు. కానీ నేటికీ అసెంబ్లీలో నిర్వహిస్తున్న సమావేశాలకు హాజరు కావడంలేదని, ప్రభుత్వం అందిస్తున్న ప్రతి అలవెన్స్ లను వారు తీసుకోవడం జరుగుతుందని కానీ గజ్వేల్ నియోజకవర్గ ప్రజల సాధక బాధలను వారు గుర్తించడం లేదని పాదయాత్రను నిర్వహించారు. గజ్వేల్ నియోజకవర్గం నుండి ప్రజలు ఏరుకోరి చంద్రశేఖర రావును గెలిపిస్తే నియోజకవర్గనికి కావాల్సిన నిధులను గజ్వేల్ నియోజకవర్గ ప్రజల అవసరాలను ఏ కోశానా పట్టించుకోకవడం సిగ్గుచేటని ఫామ్ హౌస్ కి పరిమితమై ప్రజల మనోభావాలను తెలుసుకోకపోవడం హేయమైన చర్యగా భావిస్తూ పాదయాత్రను నియోజకవర్గ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించారు.



ఇందులో మాజీ వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్, మామిండ్ల కృష్ణ, మాజీ కౌన్సిలర్ పల్లెర్ల రవీంద్ర గుప్తా, నారాయణ గుప్తా, నాగరాజు గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, బజారు విశ్వరాజ్, ఎంజాల స్వామి, మాజీ వార్డు సభ్యుడు నగేష్, రాము, నరసింహులు, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చిగుళ్ళు దంతాల రక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలి

- ఘనంగా ప్రపంచ నోటి ఆరోగ్య దినోత్సవం
- మెడికవర్ హాస్పిటల్స్ వైద్యులు డాక్టర్ శరత్ బాబు

**శేరిలింగంపల్లి, మార్చ్ 20 (నిఘా న్యూస్):** ప్రపంచ నోటి ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఆశ్రి సొసైటీ అనాథ పిల్లలకు ఉచిత డెంటల్ చెక్ అప్స్, వారికీ అవసరమైన వైద్య సేవలను అందించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాధాకృష్ణ –ప్రముఖ మ్యూజిక్ డైరెక్టర్, అఖిల్ చంద్ర –ప్లేబాక్ సింగర్ పాల్గొన్నారు. అనంతరం ముఖ్య అతిధి రాధాకృష్ణ మాట్లాడుతూ నోరు మంచిది అయితే ఊరు మంచిది అవుతుంది అంటారు పెద్దలు. కానీ నోరు మంచిది అయితే మన ఆరోగ్యం కూడా మంచిది అవుతుంది అని అన్నారు. మాకు దేవుడు ఇచ్చిన వరం గాత్రం, మా నోటి దంతాలను ఎంత బాగా చూసుకుంటే మేము అంతగా స్వరాలను పలికించగలం అని అన్నారు. నోటి శుభ్రత బాగుంటే మన మాటల్లో కాన్ఫిడెంట్ లెవెల్స్ పెరుగుతాయని అన్నారు. అనంతరం డాక్టర్ సి. శరత్ బాబు మాట్లాడుతూ ప్రపంచ నోటి ఆరోగ్య దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం మార్చి 20న జరుపుకుంటారు. నోటి పరిశుభ్రత, నోటి ఆరోగ్యం ప్రాముఖ్యతను ప్రజలకు వివరించడం ఈ రోజును జరుపుకోవడం ప్రధాన ఉద్దేశ్యం. అలాగే, దీనికి సంబంధించిన సమస్యలపై ప్రజలకు అవగాహన కల్పించడం కోసం ఈ రోజును



జరుపుకుంటారు. ప్రపంచ జనాభాలో, 90 శాతం మంది తమ జీవితకాలంలో నోటి వ్యాధులతో బాధపడుతుంటారు, వీటిలో చాలా వరకు నివారించదగినవి. కొందరికి దంతాలు, చిగుళ్లకు సంబంధించిన అనేక సమస్యలు ఉన్నా పట్టించుకోరు. దంతాలు చిగుళ్ళ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలనుకుంటే ప్రతి ఆరు నెలలకు దంత పరీక్ష చేయించుకోవడం అవసరం ఉందని డాక్టర్లు పేర్కొన్నారు. పిల్లలు చాక్లెట్లు, చిప్స్, తీపి పదార్థాలు ఎక్కువగా తినకూడదు. ఇవి పళ్లను పాడుచేస్తాయి. నోటి శుభ్రత బాగుంటే మన శరీరంలో ఇతర అవయవాలకు ఇన్ఫెక్షన్స్ సోకే ప్రమాదం చాలా తక్కువని అన్నారు. ఈ కార్యక్రమంలో సెంటర్ హెడ్ శ్రీకాంత్ ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు

# సమగ్ర కుటుంబ సర్వే ఎనిమినేటర్లకు బకాయిలు చెల్లించండి

### సిఐటియు ఉప్పల్ సర్కిల్ కార్యదర్శి వెంకన్న

**ఉప్పల్, మార్చి 20 (నిఘా న్యూస్):** ఉప్పల్ సర్కిల్ జిహెచ్ఎంసి ఆఫీస్ దగ్గర అంగన్వాడీ కార్మికులు ధర్నా నిర్వహించారు. నసమగ్ర కుటుంబ సర్వేలో పనిచేసిన ఎనిమిరేటర్లకు ఇన్సెంటివ్ వెంటనే ఇవ్వాలని లేని పక్షంలో పోరాటానికి సిద్ధమవుతారని ఉప్పల్ జిహెచ్ఎంసి సర్కిల్ ఆఫీస్ దగ్గర అంగన్వాడీలు ఆందోళనకు దిగారు. ఉప్పల్ జిహెచ్ఎంసి పరిధిలోని ఎన్యుమరేటర్స్ సమగ్ర కుటుంబ సర్వే చేయించుకుని మూడు నెలలు పూర్తయినప్పటికీ ఇప్పటివరకు ప్రభుత్వం ఇస్తానన్న ఇన్సెంటివ్ అన్యుమురేటర్ల ఖాతాలో చేరలేదు పగలు రాత్రి అని తేడా లేకుండా ఎప్పుడంటే అప్పుడు అధికారులు ఒత్తిడి చేసి మరి సమగ్ర కుటుంబ సర్వే పూర్తి చేయించు కున్నారు. కానీ ఇన్సెంటివ్ గురించి అడిగితే మాత్రం మాకు తెలియదు, పైనుంచి రాలేదని మభ్యపెట్టే మాటలు చెబుతున్నారని ఆరోపించారు. అధికారంతో సర్వే చేయించుకున్నప్పుడు ఇవ్వాల్సిన ఇన్సెంటివ్ కూడా ఇప్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉంది కాబట్టి అధికారులు వెంటనే స్పందించి ఎనిమిది మీటర్లకు రావాల్సిన ఇన్సెంటివ్ ఇప్పించాలని కోరుతూ జిహెచ్ఎంసి ఆఫీస్ దగ్గర ధర్నా చేపట్టారు. ఈ



కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు కృష్ణప్రియ, శుక్ల, నాగమణి, పర్జన ప్రేమలత, నీరజ, కవిత, చంద్రకళ, సంతోష్, వాణి, వనజ, వసంత, పెద్ద ఎత్తున అంగన్వాడీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐటి యు ఉప్పల్ సర్కిల్ కార్యదర్శి జే వెంకన్న మాట్లాడుతూ ఉప్పల్ సర్కిల్ కమిషనర్ ఆంజనేయులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని లేనియెడల సిఐటియు అంగన్వాడీలను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

# మహేశ్వరంలో సిఎం రేవంత్ చిత్ర పటానికి పాలాభిషేకం

**మహేశ్వరం, మార్చి 20 (నిఘా న్యూస్):** ఎస్సీ వర్గీకరణ, బీసీలకు 42శాతం రిజర్వేషన్ల పెంపు, రాజీవ్ యువ వికాసం మూడు కార్యక్రమాలు చరిత్రలో నిలిచిపోనున్నాయని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. తుక్కుగూడ కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ, బీసీలకు 42శాతం రిజర్వేషన్ల పెంపు, రాజీవ్ యువ వికాసం మూడు కార్యక్రమాలు చరిత్రలో నిలిచిపోనున్నాయని కిచ్చెన్న అన్నారు. అణగారిన వర్గాలను



అన్ని రంగాల్లో రాణించేందుకు సీఎం రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణ, బీసీ 42శాతం రిజర్వేషన్ల బిల్లులకు చట్టబద్ధత కల్పించారని కొనియాడారు. ఉన్నత చదువులు, ఉద్యోగాలు, వ్యాపారాల్లో ఒక్క అగ్రవర్ణాలే కాకుండా అన్ని వర్గాలు రాణించేలా స్కిల్ యూనివర్శిటీని నెలకొల్పుతున్నామని లక్ష్మారెడ్డి తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గం తరపున సీఎం రేవంత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన కేఎల్ఆర్. బీసీలకు రాజకీయాల్లోనూ 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామన్నారు. దేశానికి ఆదర్శంగా నిలిచిన ఈ రెండు బిల్లులను కేంద్రం ఆమోదించాలని కేఎల్ఆర్ కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళానేతలు పాల్గొన్నారు.

## ట్రై సైకిల్ బహూకరించిన ఎమ్మెల్యే సబిత




**బాలాపూర్, మార్చి 20 (నిఘా న్యూస్):** మీర్పేట్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో వికలాంగులకు చేయూత కార్యక్రమంలో మీర్పేట్ 40వ డివిజన్ మాజీ కార్పొరేటర్ గడ్డమీద రేఖ ముదిరాజ్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి డివిజన్ కు చెందిన జి సోనీ కి ట్రై సైకిల్ వాహనం బహుకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సిద్దాల లావణ్య బీరప్ప, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ దిండు భూపేష్ గౌడ్, జనరల్ సెక్రటరీ శీను నాయక్, కంటెస్టెడ్ కార్పొరేటర్ అబ్బనబోయిన గోపి యాదవ్, టిఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు జమాల్పూర్ సునీత బాలరాజ్, నాయకులు అవినాష్, సంరెడ్డి వెంకటరెడ్డి, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి సమస్య పరిష్కారానికి కృషి



**కాచిగూడ, మార్చ్ 20 (నిఘా న్యూస్):** కాచిగూడ డివిజన్ మనీయార్ పట్టిబస్తీలో మంచినీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకున్నట్లు కాచిగూడ కార్పొరేటర్ కన్నె ఉమా రమేష్ యాదవ్ తెలిపారు. బస్తీ లో మంచినీటి సరఫరా సరిగా లేక పోవడంతో స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయాన్ని కార్పొరేటర్ దృష్టికి తీసుకెళ్లగా గురువారం ఆమె బస్తీని సందర్శించి మంచినీటి సమస్యకు కారణం పైప్ లైన్ కుంగిపోవడమేనని గుర్తించారు. వెంటనే వాటర్ వర్క్స్ డీజీఎం కృష్ణకు సమాచారం అందించి సిబ్బందిని పిలిపించారు. సమస్యను పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ వెంకటేష్ యాదవ్, బిజెపి డివిజన్ అధ్యక్షుడు బల్వీర్, నాయకులు రవి, రాము, భీమరాజు, సంతోష్, రవి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శారదా లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు



**బాలాపూర్, మార్చ్ 20 (నిఘా న్యూస్):** మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జిల్లెలగూడ ఓల్డ్ గాయత్రి నగర్ 20వ డివిజన్ లోని శ్రీమద్ జగద్గురు ఆదిశంకరాచార్య శ్రీ శ్రీ స్వయంప్రకాశ సచ్చిదానంద సరస్వతి మహా స్వామి వారి ఆధ్వర్యంలో నేటి నుండి 23వ తేదీ వరకు శ్రీ శారదా లక్ష్మినరసింహ స్వామి దేవాలయ సప్తమ వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభించారు. మొదటి రోజులో భాగంగా మంగళ వాయిద్యాలతో దేవతా మూర్తులను మేలుకొలుపు, సుప్రభాత సేవ కార్యక్రమంలో శ్రీమద్ జగద్గురు ఆదిశంకరాచార్య శ్రీ శ్రీ స్వయంప్రకాశ సచ్చిదానంద సరస్వతి మహా స్వామి వారితో బ్రాహ్మశ్రీ బంగారయ్య శర్మ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి అధ్యక్షులు వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి బి రాజేశ్వర్ రెడ్డి, సామిరెడ్డి, బి మధుకర్ రెడ్డి, మీర్పేట్ కార్పొరేషన్ 20వ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు వంటేరు నర్సింహారెడ్డి, చల్లా బాల్ రెడ్డి, కిషోర్ రెడ్డి, వెంకటేష్, శ్రవణ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, బాలస్వామి, మల్లారెడ్డి, కృష్ణ ఆలయ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## కొత్తూరులో కాంగ్రెస్ నేతల సంబరాలు




**ధర్మపురి, మార్చి 20 (నిఘా న్యూస్):** దళితుల చిరకాల వాంఛ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ సమావేశాలకు ఎస్సీ వర్గీకరణ బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం పొందడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ధర్మారం మండలం కొత్తూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహానికి దళిత నాయకులు గురువారం పూలమాలవేసి ఘనంగా నివళులర్పించారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కాంపెల్లి పోచయ్య, పార్టీ నాయకులు నెరువట్ల మల్లయ్య, ఆలిండియా అంబేద్కర్ సంఘం ముఖ్య నాయకులు చొప్పదండి మల్లయ్య,ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు నెరువట్ల అభిలాష్, ప్రధాన కార్యదర్శి నేరువట్ల అజయ్, దళిత సంఘం నాయకులు నేరువట్ల మధు, నేరువట్ల రవి, నేరువట్ల నర్సయ్య, నెరువట్ల ప్రవీణ్, కల్వల లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## నాటుసారా నిర్మూలనే లక్ష్యం: కలెక్టర్




**పాడేరు, మార్చి 20 (నిఘా న్యూస్):** నాటు సారా నిర్మూలనే నవోదయం 2.0 లక్ష్యమని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ స్పష్టం చేశారు. గురువారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరం నుండి నాటు సారా నివారణపై రెవెన్యూ అటవీశాఖ పోలీస్ శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నాటు సారా తయారీ దారులపై దాడులు నిర్వహించి కేసులు నమోదు చేయాలని, నివారణకు గ్రామస్తులు ప్రజా ప్రతినిధుల సహకారం తీసుకోవాలన్నారు.

## చారిత్రాత్మక బిల్లులను ఆమోదించిన అసెంబ్లీ

### అనంతగిరి కాంగ్రెస్ అధ్యక్షులు ముసుకు శ్రీనివాసరెడ్డి



**అనంతగిరి, మార్చి 20 (నిఘా న్యూస్):** మార్చి 20 మండల కేంద్రంలో అనంతగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముస్కు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లులను చట్టసభలో ఆమోదించడం చారిత్రాత్మక విషయమని, దేశ చరిత్రలోనే ఇలాంటి బిల్లును చట్టబద్ధత చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. ఎస్సీ వర్గీకరణ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సబ్ కమిటీలకు చైర్మన్గా వ్యవహరించి ఈ రెండిటిని చట్టాలలో అమలయ్యే విధంగా కృషి చేసిన మంత్రి కెప్టెన్ ఉత్తంకుమార్ రెడ్డికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గునుకుల గోపాల్ రెడ్డి సీనియర్ నాయకులు బుర్ర పుల్లారెడ్డి మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు బానోతు బాబుగుర్రం వెంకటరెడ్డి మాజీ ఎంపీపీ చుండూరి వెంకటేశ్వర్లు నాయకులు ఈదుల కృష్ణయ్య మండల ప్రధాన కార్యదర్శి జొన్నలగడ్డ కోటేశ్వరరావు మాజీ వైస్ ఎంపీపీ రామ మాజీ సర్పంచ్ ముత్తినేని కోటేశ్వరరావు, బుర్ర నరసింహారెడ్డి, కిరణ్ రెడ్డి, రాఘవరెడ్డి, బోడెపుడి సత్యనారాయణ, హనుమంతు వెంకటేశ్వర్లు, కంటూ వేణు, మట్టపల్లి రామకోటయ్య, బానోతు నాగార్జున, తదితరులు పాల్గొన్నారు.

## కొత్తూరులో కాంగ్రెస్ నేతల సంబరాలు



**ధర్మపురి, మార్చి 20 (నిఘా న్యూస్):** దళితుల చిరకాల వాంఛ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ సమావేశాలకు ఎస్సీ వర్గీకరణ బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం పొందడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ధర్మారం మండలం కొత్తూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహానికి దళిత నాయకులు గురువారం పూలమాలవేసి ఘనంగా నివళు లర్పించారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కాంపెల్లి పోచయ్య, పార్టీ నాయకులు నెరువట్ల మల్లయ్య, ఆలిండియా అంబేద్కర్ సంఘం ముఖ్య నాయకులు చొప్పదండి మల్లయ్య, ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు నెరువట్ల అభిలాష్, ప్రధాన కార్యదర్శి నేరువట్ల అజయ్, దళిత సంఘం నాయకులు నేరువట్ల మధు, నేరువట్ల రవి, నేరువట్ల నర్సయ్య, నెరువట్ల ప్రవీణ్, కల్వల లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఈటలకు శుభాకాంక్షలు తెలిపిన సంగిశెట్టి



**మల్కాజ్గిరి, మార్చి 20 (నిఘా న్యూస్):** మల్కాజ్గిరి నియోజకవర్గం ఎంపీ ఈటల రాజేందర్ పుట్టినరోజు సందర్భంగా మల్లాపూర్ డివిజన్ బిజెపి నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సంగిశెట్టి రవీంద్ర సాగర్ మాట్లాడుతూ మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ఆధ్వర్యంలో మేడ్చల్ మల్కాజిగిరి నియోజకవర్గంలో అభివృద్ధిలో ముందుకు సాగుతుందని, పార్లమెంట్ నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధిలో దూసుకు పోతుందని ఆయన అన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం వస్తుందని, అన్ని ప్రాంతాలలో బిజెపి పార్టీ ఓటు బ్యాంకును పెంచుకుంటూ ముందుకు సాగుతుందని ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు నాయకులు మహిళా నాయకురాలు శ్రమించి పార్టీని అధికారంలోకి తేవాలని ఆయన అన్నారు. నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశంలో అభివృద్ధిలో ముందుకు సాగుతుందని ఆయన తెలిపారు. మల్లాపూర్ డివిజన్ బీజేపీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారని తెలుపడం జరిగింది. బిజెపి ప్రభుత్వం రావాలంటే ప్రజలు, కార్యకర్తలు, బిజెపి నాయకులకు బిజెపి ప్రభుత్వం వచ్చేలా చర్యలకు పూనుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కే. ఆంజనేయులు, మాజీ ప్రెసిడెంట్ రవి గంగాధర్, డివిజన్ మాజీ వైస్ ప్రెసిడెంట్ తంగడపల్లి నరసింహ, కేశవరం యాదగిరి, గంగి కృష్ణ, బిజెపి మహిళ మాజీ అధ్యక్షులు నిర్మల, మాజీ మహిళా మోర్చా అధ్యక్షురాలు సబిత యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# చిలుకా నగర్ బిజేపి సీనియర్ల రాజీనామా

### సీనియర్లను పక్కన పెట్టి జూనియర్ ని డివిజన్ అధ్యక్షుడిగా ఎంపికపై నిరసనలు




**చిలుకానగర్, మార్చి 20 (నిఘా న్యూస్):** చిలుకానగర్ ఏడవ డివిజన్ నాయకుల ప్రమేయం లేకుండా డివిజన్ అధ్యక్ష పదవిని ఏక పక్షంగా ప్రకటించినందుకు నిరసనగా బిజెపి సీనియర్లు తమ పదవులకు మూకుమ్మడి రాజీనామా చేశారు. పార్టీ ప్రకటించిన డివిజన్ అధ్యక్షుడి ఎంపికను తాము అంగీకరించే ప్రసక్తి లేదని నాయకులు తేల్చి చెప్పారు. సీనియర్ నాయకుల సూచనలు, సలహాలు తీసుకోకుండా, కార్యకర్తల అభిప్రాయాలను సేకరించకుండా డివిజన్ అధ్యక్ష ఎన్నిక జరిగిన విధానాన్ని సహించేది లేదని సీనియర్ బిజెపి నాయకులు తేల్చి చెబుతున్నారు. అదే విషయాన్ని స్పష్టం చేస్తూ ప్రెస్ నోట్ విడుదల చేశారు. డివిజన్ నాయకులంతా కలిసి ఆనవాయితీ ప్రకారం అందరూ కలిసి అధ్యక్షుడు ఎంపిక జరగాల్సిందే అని ప్రెస్ నోట్‌లో పేర్కొన్నారు. తమ సూచనలను పరిగణనలోకి తీసుకోకుండా రాష్ట్ర పార్టీ నుంచి వచ్చిన అధ్యక్షుడి ఎంపిక ప్రక్రియను సహించేది లేదన్నారు. తమ అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోకపోవడం వల్ల చిలకానగర్ ఏడవ డివిజన్ సీనియర్లు పదవులకు రాజీనామా చేశారు. దాంతో చిలకానగర్ డివిజన్ బిజెపి అధ్యక్ష ఎన్నిక డోలాయమానంలో పడినట్లైంది. ఈ మేరకు జిల్లా ఎన్నికల అధికారి ఆచారి, రాష్ట్ర ఎన్నికల అధికారి ఎండల లక్ష్మీనారాయణ, రాష్ట్ర బీజేపీ సంఘటన మంత్రి చంద్రశేఖర్, మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ కు వినతిపత్రాలు అందజేయడం జరిగిందని ప్రెస్ నోట్‌లో పేర్కొన్నారు. నామినేషన్ ప్రక్రియ జరిగిన రోజున సంబంధిత వ్యక్తి హాజరు కాలేదు. పైగా ఎన్నికలలో భాగమైన బూత్ కమిటీ అధ్యక్షులు జాబితా జారీ చేయలేదు. ఎన్నికల అధికారిని బెదరించి, కొంతమంది రాజకీయ నాయకుల ప్రభావం చేత ఎన్నిక చేయడం దుర్మార్గని సీనియర్లు అంటున్నారు. పార్టీ నియమావళికి విరుద్ధంగా జరిగిన ఎన్నికను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు సీనియర్లు ప్రకటించారు.

# సీసీ కెమెరాల నీడలో పదవ తరగతి పరీక్షలు

- నేటి నుండి ప్రారంభమవుతున్న పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి
- డిప్యూటీ ఈవో ఆస్రా ఫాతిమా



**అంబర్ పేట, మార్చ్ 20 (నిఘా న్యూస్):** పదో తరగతి పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాటు చేశామని విద్యాశాఖ హిమాయత్ నగర్ జోన్(అంబర్ పేట/ హిమాయత్ నగర్ మండలాల) ఉప విద్యాశాఖాధికారి ఆస్రా ఫాతిమా తెలిపారు. పరీక్షల నిర్వహణకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని ఆమె పేర్కొన్నారు. ప్రధానంగా ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు అన్ని చర్యలు చేపట్టామన్నారు. ఈ నెల 21వ తేది శుక్రవారం నుంచి ప్రారంభమయ్యే పరీక్షల ఏర్పాట్లకు సంబంధించి గురువారం డీప్యూటీ ఈవో నిఘా న్యూస్ కు వివరాలను వెల్లడించారు. హిమాయత్ నగర్ జోన్ పరిధిలో మొత్తం 4,892 మంది విద్యార్థులు పదోతరగతి పరీక్షలకు హాజరవుతున్నారని, ఇందులో ప్రభుత్వ పాఠశాలలకు చెందినవారు 528 మంది, ప్రైవేటు పాఠశాలలకు చెందిన 4364మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు. వీరి కోసం 25 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని చెప్పారు. ప్రతి పరీక్షా కేంద్రానికి ఒక చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్ మెంటల్ అధికారులను నియమించామన్నారు. సున్నితమైన పరీక్షా కేంద్రాల వద్ద సిట్టింగ్ స్క్వాడ్లు ఉంటాయని, ఫ్లైయింగ్ స్క్వాడ్లు ఆకస్మిక తనిఖీలు చేసేందుకు ఏర్పాట్లు పూర్తి చేశామని పేర్కొన్నారు. సీసీ కెమెరాల నీడలో పరీక్షలు జరుగుతాయని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులు ఇబ్బందులు పడకుండా అన్ని సౌకర్యాలు ఉన్న పాఠశాలలనే పరీక్షా కేంద్రాలుగా ఎంపిక చేశామని, మంచినీళ్లు, విద్యుత్, వెంటిలేషన్, టాయిలెట్లు, ఫర్నీచర్, విశాలమైన గదులు ఉన్న పాఠశాలలను గుర్తించి పరీక్షా కేంద్రాలుగా ఎంపిక చేయడం జరింగిదన్నారు. పరీక్షలు ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు ఉంటాయని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను తీసుకొని గంట ముందుగానే పరీక్ష కేంద్రానికి చేరుకొనేలా ప్రణాళికలు సిద్ధం చేసుకుంటే మంచిదని చెప్పారు. సెల్ ఫోన్లను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించమని, పరీక్షా కేంద్రాలకు సెల్ ఫోన్లు తీసుకు రావొద్దని సూచించారు.

# నేరాల తీరుపై విద్యార్థులకు అవగాహన

### మేడిపల్లి సీఐ గోవిందరెడ్డి




**మేడిపల్లి, మార్చి 20 (నిఘా న్యూస్):** పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మేడిపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మేడిపల్లి ఇన్స్పెక్టర్ గోవిందరెడ్డి నేతృత్వంలో డ్రగ్స్ అండ్ సైబర్ పై అవగాహన కార్యక్రమము నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరాలని ఆకాంక్షించారు. విద్యార్థులు అనేక చెడు వ్యసనాలకు అలవాటు పడుతున్నారని అన్నారు. డ్రగ్స్, సిగరెట్స్, మత్తు పదార్థాలకు బానిసలుగా మారుతున్నారన్నారు. పరిసర ప్రాంతాల్లో ఉన్న చెడు వ్యక్తులతో తిరగడం మూలాన మత్తు పదార్థాలకు బానిసలుగా మారే అవకాశం ఉందన్నారు. అందుకని విదార్థులకు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, నేరాల జోలికి వెళ్ళి జీవితాలను నాశనం చేసుకోకుండా ఉండడం కోసం ఈ అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. అలాగే పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యప్రసాద్ మాట్లాడుతూ పోలీస్ యంత్రాంగం చెప్పినట్లుగా చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ, చెడు స్నేహాలను వదిలి మంచి స్నేహితులతో కలిసి చక్కని విద్యాబుద్ధులు నేర్చుకొని పాఠశాలకు తల్లిదండ్రులకు. మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని విద్యార్థులను కోరారు. విద్యార్థులకు నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించిన పోలీస్ యంత్రాంగానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కృష్ణ, పోలీస్ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అపరిశుభ్రతతోనే అనారోగ్య సమస్యలు

### ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్.నాజియా నౌషీన్ సిద్దిఖా



**హైదరాబాద్, మార్చి 20 (నిఘా న్యూస్):** అపరిశుభ్రతతోనే తదితర అనారోగ్య సమస్యలు ఏర్పడే అవకాశాలు అధికమని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నాజియా నౌషీన్ సిద్దిఖా వెల్లడించారు. నగరంలోని నాంపల్లి ప్రాంతీయ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నాజియా నౌషీన్ సిద్దిఖా ఈ సందర్భంగా మాట్లాడుతూ వివిధ అనారోగ్య సమస్యలతో నగరంలోని నాంపల్లి ప్రాంతీయ ఆరోగ్య కేంద్రానికి సందర్శించిన ప్రజలకు తనతోపాటు తదితర వైద్య విభాగాలలో వివిధ వైద్యనిపుణులు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నామని వివరించారు. అదేవిధంగా ఆసుపత్రికి సందర్శించిన ప్రజలకు ఆరోగ్యంను అనుసరించి అవగాహన కల్పించడం జరుగుతుందని వెల్లడించారు. అపరిశుభ్రత కారణంగా సంక్రమించే వ్యాధులలో టైఫాయిడ్ జ్వరం ఒకటని వెల్లడించారు. కారణాలు వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్య పరిరక్షణ విషయంలో నిర్లక్ష్యం వహించడం. కలుషితమైన ఆహారం, కలుషిత ఆహార పదార్థాలు తినడం వలన, నిల్వ ఉన్న ఆహార పదార్థాలు తినడం మూలాన, కలుషితమైన నీరు త్రాగడం వలన, తదితర కారణాల వలన టైఫాయిడ్ జ్వరం వ్యాపించడానికి ఆస్కారం ఉందని పేర్కొన్నారు. సాల్మొనెల్ల టైఫీ అనే బ్యాక్టీరియా వలన టైఫాయిడ్ జ్వరం వ్యాపిస్తుందని తెలిపారు. లక్షణాలు చలి, జ్వరం, వాంతులు, జ్వరం తగ్గకపోవడం, ఆకలి లేకపోవడం తదితర లక్షణాలు కనిపించిన వెంటనే డాక్టర్లను సంప్రదించడం శ్రేయస్కరమని హితబోధ చేశారు. వ్యాధి నివారణ.. టైఫాయిడ్ జ్వర లక్షణాలతో వచ్చిన ప్రజలకు వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. పరీక్షల ఫలితాలను బట్టి యాంటీబయోటిక్ ఔషధాలు ఇవ్వవలసి వస్తుందని స్పష్టం చేశారు. టైఫాయిడ్ జ్వరానికి ఐదు రోజులు వైద్య సేవలు అందించ వలసి ఉంటుందని చెప్పారు. నిర్లక్ష్యం వహిస్తే మాత్రం వ్యాధి తీవ్రత అధికమవుతుందని స్పష్టం చేశారు. ఆరోగ్య నియమావళి లో భాగంగా పరిశుభ్రమైన వాతావరణంలో ఉండడం, పోషక విలువలు కలిగిన ఆహారంతోపాటు, కాలనుగుణంగా లభించే పండ్లు తీసుకునే విధంగా కృషి చేయాలని హితవు పలికారు. ఆరోగ్య నియమావళి పాటించి ప్రజలందరూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు.

# తెలంగాణలో నిర్మించిన ఎక్స్‌ప్రెస్ వే లపై ప్రశ్నించిన ఎంపీ

### లోక్ సభలో సమాధానమిచ్చిన కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ



**ఖమ్మం, మార్చి 20 (నిఘా న్యూస్):** ప్రధానమంత్రి – గతిశక్తి పథకం కింద దేశంలో, ప్రధానంగా తెలంగాణ రాష్ట్రంలో ఎక్స్ ప్రెస్ వే జాతీయ రహదారుల నిర్మాణ పురోగతి వివరాలు తెలపాల్సిందిగా, అలాగే ప్రాజెక్టుల వేగిరానికి చేపడుతున్న చర్యల గురించి ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి గురువారం లోక్ సభలో ప్రశ్నించారు. దీనికి కేంద్ర రోడ్లు, జాతీయ రహదారుల శాఖల మంత్రి నితిన్ గడ్కరీ లిఖితపూర్వక సమాధానమిచ్చారు. జాతీయ ఎక్స్‌ప్రెస్ వే లతో సహా జాతీయ రహదారు (ఎన్ హెచ్)ల అభివృద్ధి, నిర్వహణకు కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహిస్తోందని అన్నారు. యాక్సెస్-నియంత్రిత హై స్పీడ్ కారిడార్లు (హెచ్ ఎస్ సీ) సహా అన్ని జాతీయ రహదారుల అభివృద్ధి ప్రాజెక్టులు పీఎం-గతిశక్తి నేషనల్ మాస్టర్ ప్లాన్ (ఎన్ఎంపీ) సూత్రాలకు అనుగుణంగా ప్రణాళిక చేయబడ్డాయన్నారు. సుమారు 2,474 కి.మీ పొడవులో జాతీయ హెచ్ఎస్‌సిలు / ఎక్స్‌ప్రెస్ వే లు అమలు చేయబడ్డాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో 779 కి.మీ పొడవులో నాలుగు నేషనల్ హెచ్ఎస్‌సీ ఎక్స్‌ప్రెస్ వే లు ఉన్నాయని తెలిపారు. హైదరాబాద్ – విశాఖపట్నం, షోలాపూర్ – కర్నూల్ – చెన్నై, ఇండోర్–హైదరాబాద్ మరియు నాగ్‌పూర్– విజయవాడ కారిడార్లకు సంబంధించి 415 కి.మీ పొడవు నిర్మించబడినట్లు వివరించారు. తెలంగాణ రాష్ట్రంతో సహా దేశంలోని ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేసేందుకు పీఎం గతిశక్తి నేషనల్ మాస్టర్ ప్లాన్ పోర్టల్‌లో ప్రాజెక్ట్ నివేదిక, ప్రణాళిక పొందుపరుస్తున్నామని, ల్యాండ్ అక్విజిషన్, పర్యావరణ అనుమతులను పాటిస్తూ, అవసరమైన చోట రైల్వే సరళీకృత విధానం అమలు చేస్తూ కాంట్రాక్టర్ సకాలంలో పూర్తిచేసేలా ప్రోత్సహిస్తున్నామన్నారు. ఆత్మనిర్భర్ భారత్ ద్వారా నిబంధనలు సడలిస్తూ ప్రాజెక్టులు వేగవంతంగా పూర్తి అయ్యేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని వివరించారు.



ఎంపీ ఈటల రాజేందర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బిజెపి జాతీయ నాయకులు, బిజెపి ఎస్టీ మోర్చా ఎన్ ఈ సి మెంబర్, తమిళనాడు ఇన్చార్జ్ ననావత్ బిక్కు నాథ్ నాయక్. మేడ్చల్ జిల్లా శామీర్ పేట్ లోని ఆయన నివాసంలో ఏర్పాటుచేసిన జన్మదిన వేడుకలకు హాజరైనారు.

*–ఘట్ కేసర్, మార్చి 20 (నిఘా న్యూస్):*

## మల్కాజ్గిరిలో ఘనంగా ఈటల జన్మదిన వేడుకలు



**మల్కాజిగిరి, మార్చి 20 (నిఘా న్యూస్):** మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ జన్మదిన వేడుకలు నేరేడ్ మెట్ లో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి ఉడుత నవీన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బ్యాంక్ కాలనీలోని అనాథ పిల్లల సంచార జాతుల ఆశ్రమం లో పిల్లల మధ్య ఆయన కేక్ కటింగ్ చేసి, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఉడుత నవీన్ మాట్లాడుతూ గతంలో ఈ సంచార జాతుల పిల్లల సంక్షేమం కోసం అనేక పోరాటాలు చేసిన ఈటల రాజేందర్ జన్మదినాన్ని ఇలా వీరి మధ్య నిర్వహించు కోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రవీంద్రనాద్, లలిత, కిరణ్ బల్లారి వెంకట్, మహేశ్, మధు, వివేక్, సాయి,రాజు, అభిలాష్, రవి తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్, వాలీబాల్ కోర్టులను ప్రారంభించిన ఎస్పీ



**నారాయణపేట, మార్చ్ 20 (నిఘా న్యూస్):** జిల్లా పోలీస్ పరేడ్ మైదానంలో జిల్లా పోలీసులు విరామ సమయంలో క్రీడలు ఆడటానికి జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ క్రికెట్ నెట్ ప్రాక్టీస్ కోర్ట్, వాలీబాల్ కోర్టులను ప్రారంభించి సరదాగా క్రికెట్ వాలీబాల్ ఆడి పోలీసు క్రీడాకారులను ఉల్లాసపరిచారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని పెంచుతాయని, పోలీసులు నిత్యం విధి నిర్వహణలో నిరంతరం ప్రజలకు సేవలు అందిస్తుంటారని ఎంతో మానసిక ఒత్తిడికి గురవుతుంటారని వాటి నుండి తట్టుకునేందుకు విరామ సమయంలో క్రీడలు ఆడాలని ఎస్పీ తెలిపారు. క్రీడలు ఆడడం వల్ల మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దారుఢ్యం పెరుగుతుందని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి ఎండి రియాజ్ హుల్ హక్ ఆర్ఐ నరసింహ ఎస్ఐ లు శివ శంకర్, నరేష్ రమేష్ ఆర్మ్డ్ రిజర్వ్ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.–

## లీగల్ సర్వీస్ కమిటీ న్యాయవాదిగా దంతాల ఆనంద్



**ఇల్లందు, మార్చి 20 (నిఘా న్యూస్):** ఇల్లందు మండల లీగల్ సర్వీస్ కమిటీ న్యాయవాదిగా దంతాల ఆనందును నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జీవో ఎంఎస్199 ప్రకారం గురువారం ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు. ఇట్టి కమిటీ న్యాయవాదిగా పేద ప్రజలకు సత్వర న్యాయ సలహాలు సూచనలు అందిస్తూ. గ్రామ, గ్రామాన న్యాయ చైతన్య సదస్సులు నిర్వహించి ప్రజలకు చట్టాల పట్ల అవగాహన కల్పిస్తుండాలని. రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు గ్రామాలలో న్యాయ చైతన్య సదస్సులు నిర్వహించి. కేసులు రాజీపట్ల అవగాహన పెంపొందించాల్సి ఉంటుందన్నారు. ఆనంద్ పదవి కాలం రెండు సంవత్సరాలు పాటు కొనసాగుతుంది. సామాజిక సేవ కార్యక్రమాలతో పాటు అనేక స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహిస్తున్న న్యాయవాది ఆనంద్ తన వృత్తిని కొనసాగిస్తూ, మండల లీగల్ సర్వీసెస్ సభ్యునిగా ప్రజలకు సత్వర నాయం అందేలా ముందుకు వచ్చినందుకు పలువురు పట్టణ ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు. అంతేకాకుండా స్థానిక మున్సిపల్ కౌన్సిలర్ గా అనేకమంది పేద ప్రజలకు సహాయ, సహకారాలు అందించి సింగరేణి సంస్థ నందు సుమారు 95 మందికి ఉద్యోగ అవకాశాల ఇప్పిచ్చారంటూ తెలిపారు.

## పొన్నాల గ్రామం అలియాబాద్ మున్సిపాలిటీలోనే ఉంటుంది

### మేడ్చల్ కాంగ్రెస్ ఇన్చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్



**షామీర్ పేట, మార్చి 20 (నిఘా న్యూస్):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని పొన్నాల గ్రామం మూడు చింతలపల్లి మున్సిపాలిటీలో విలీనం అవుతుందని బుధవారం వచ్చిన కొన్ని వార్తల నేపథ్యంలో గురువారం పొన్నాల గ్రామస్తులు మేడ్చల్ నియోజకవర్గ ఇన్చార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ ని కలవడం జరిగింది. అయితే పొన్నాల గ్రామం అలియాబాద్ మున్సిపాలిటీలోనే ఉంటుందని దీనిలో ఎటువంటి అపోహలు లేవని తెలంగాణ ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డికి ఇచ్చినటువంటి లెటర్ ని చూపించి ఖచ్చితంగా పొన్నాల గ్రామం అలియాబాద్ మున్సిపాలిటీలోనే విలీనం అవుతుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం రమేష్, మాజీ సర్పంచ్ సుకన్య సత్యనారాయణ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ మ్యాడబోయిన రమేష్, రఘు రెడ్డి, శ్రీధర్ రెడ్డి అనంతరెడ్డి, గోవర్ధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# విద్యాలయాల ఏర్పాటుకు సహకరించండి

### ఎమ్మెల్యే వినతులకు


### సానుకూలంగా స్పందించిన మంత్రి లోకేష్

**కోరుకొండ, మార్చి 20 (నిఘా న్యూస్):** రాజానగరం నియోజకవర్గంలో విద్యాభివృద్ధికి, విద్యాలయాల ఏర్పాటుకు సహకారం అందించాలని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ రాష్ట్ర మానవ వనరులు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ని కోరారు. ఎమ్మెల్యే బలరామకృష్ణ లోకేష్ కు వినతిపత్రం అందించారు. ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన రోజు నుంచే రాజానగరాన్ని విద్యాసంస్థలకు నిలయంగా మారుస్తానని హామీ ఇస్తూ వచ్చానని. ప్రజలకు ఇచ్చిన హామీలను గాలికి వదిలేయకుండాఅమరావతి కి వచ్చిన ప్రతిసారి ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ , మంత్రి లోకేష్ తో కలిసి తన రాజనగరం నియోజకవర్గంలో విద్యాభివృద్ధికి అవసరమైన పలు అంశాలను నివేదికల రూపంలో అందిస్తూ వచ్చారు. తాజాగా మరోసారి అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో మంత్రి లోకేష్ ని ప్రత్యేకంగా కలిసి, నియోజకవర్గంలో విద్యా రంగానికి సంబంధించి పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా రాజానగరం నియోజకవర్గానికి ప్రభుత్వం మంజూరు చేసిన పాలిటెక్నిక్ కళాశాల, ఐటిఐ కళాశాలల ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. పాలిటెక్నిక్ , ఐటిఐ కళాశాలలను ఈ విద్యా సంవత్సరం నుంచే ప్రారంభించేలా తగిన ఆదేశాలు ఇవ్వాలని మంత్రి లోకేష్ ని ఎమ్మెల్యే బలరామకృష్ణ కోరారు. ఇక రాజానగరం, కోరుకొండ మండలాల్లోని విద్యార్థులు డిగ్రీ వంటి ఉన్నత విద్యను అభ్యసించడానికి రాజమహేంద్రవరం వెళ్లాల్సి వస్తుందన్నారు. రాజానగరం, కోరుకొండ మండలాల్లో డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసి తద్వారా ఆయా మండలాల్లోని గ్రామాల విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించడానికి సహకారం అందించాలని మంత్రి లోకేష్ కి విన్నవించారు. దీనికి సంబంధించి ప్రాథమిక నివేదిక ఇప్పటికే అధికారులు ప్రభుత్వానికి అందించిన విషయాన్ని ఎమ్మెల్యే బత్తుల తెలియజేశారు. ఈ విద్యా సంవత్సరం నుంచే డిగ్రీ కళాశాలలో ప్రారంభించేలా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. రాజనగరం నియోజకవర్గంలో నాలుగు ప్రభుత్వ జూనియర్ కళాశాలలు మంజూరు



చేయాలని మంత్రి లోకేష్ ను ఎమ్మెల్యే బలరామకృష్ణ కోరారు. ప్రభుత్వ విధానం ప్రకారం ప్రతి మండలంలోనూ ఒకటి కో ఎడ్యుకేషన్ జూనియర్ కళాశాల, మరొకటి ప్రత్యేకంగా బాలికల కోసం జూనియర్ కళాశాల ఏర్పాటు చేయవలసి ఉందన్నారు. రాజానగరంలోని రాజానగరం, శ్రీకృష్ణపట్నం, దివాన్ చెరువు ప్రాంతాల్లో జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేయాలని మంత్రి లోకేష్ ని అభ్యర్థించారు. కోరుకొండ మండలం గాదరాడలో జూనియర్ కళాశాల ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకోవాలని విన్నవించిన ఎమ్మెల్యే బలరామకృష్ణ. డిగ్రీ, జూనియర్ కళాశాలలు ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకుంటానని మంత్రి హామీ ఇచ్చారన్నారు. నియోజవర్గ ప్రజల విద్యాభివృద్ధి కోసం ఎమ్మెల్యే బలరామకృష్ణ పడుతున్న తపనను మంత్రి అభినందించారు. విద్యాభివృద్ధికి సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తానని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

## ఐపీఎల్-25 ప్రారంభానికి ముందు సందడి చేసిన నితీష్



**హైదరాబాద్, మార్చి 20 (నిఘా న్యూస్):** ఐపీఎల్-25 ప్రారంభానికి ముందు భారత సన్ రైజర్స్ ఆల్‌రౌండర్, తెలుగు కుర్రోడు నితీష్ కుమార్ రెడ్డి బెంగళూరులోని పూమా ఇండియా ప్రధాన కార్యాలయంలో సందడి చేశారు. స్పోర్ట్స్ హోస్ట్ అర్జున్ పండిట్‌తో ప్రత్యేకంగా ముచ్చటించినట్లు సన్ రైజర్స్ ప్రతినిధులు గురువారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ బోర్డర్- గవాస్కర్ ట్రోఫీలో శతకంతో చరిత్ర సృష్టించడం, విరాట్ కోహ్లీ తనకు ఇచ్చిన ప్రత్యేక బహుమతి వరకూ అనేక విషయాలను గుర్తు చేసుకున్నట్లు చెప్పారు. కోహ్లీకి వీరాభిమాని అయిన తెలుగు క్రికెటర్ నితీష్ ఆస్ట్రేలియాలో మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్(ఎంసీజీ)లో 8వ స్థానంలో బ్యాటింగ్ చేసి శతకం సాధించిన తొలి భారత బ్యాటర్‌గా నిలిచాడని అన్నారు. సచిన్ టెండూల్కర్, రిషబ్ పంత్ తర్వాత ఆస్ట్రేలియాలో శతకం సాధించిన మూడో అత్యంత పిన్న వయస్కుడిగా చరిత్రలో నిలిచాడన్నారు. ఆ మ్యాచ్‌కు ముందు విరాట్ కోహ్లీ తనకు గిఫ్ట్ గా ఇచ్చిన బూట్లతో ఆడి సెంచరీ చేశానని నితీష్ వెల్లడించాడు.

## విద్యుత్ సమస్యలపై అసెంబ్లీలో గల మెత్తిన ఎమ్మెల్యే

### పెండింగులో ఉన్న రైతు విద్యుత్ కనెక్షన్లను వెంటనే మంజూరు చేయాలి



**కోరుకొండ, మార్చి 20 (నిఘా న్యూస్):** రాజానగరం నియోజకవర్గంలో విద్యుత్ సమస్యల పై బత్తుల బలరామకృష్ణ అసెంబ్లీలో గళమెత్తారు. విద్యుత్ స్తంభాల కొరత చాలా గ్రామాల్లో తీవ్రంగా వేధిస్తోందన్నారు. చాలా గ్రామాల్లో ట్రాన్స్ఫార్మర్లు లేక ప్రజలు విద్యుత్ సమస్యలతో అల్లాడు తున్నారని. పాడైపోయిన విద్యుత్ స్తంభాలను కూడా మార్చిన పరిస్థితి గత ఐదేళ్లలో లేదన్నారు. పాడైపోయిన ట్రాన్స్ఫార్మర్లను కూడా మార్చిన పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇ ప్పటికీ అదేపరిస్థితి కొనసాగుతోందన్నారు. రాత్రిపూట తిరగాలంటే చాలా గ్రామాల్లో అంధకారంగా ఉంటుందని, దీనివల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే బత్తుల సభ దృష్టికి తెచ్చారు. ఒక్క రాజానగరం నియోజకవర్గంలోని గ్రామాల్లో 73 చోట్ల విద్యుత్తు స్తంభాలు లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అలాగే 1851 చోట్ల స్ట్రీట్ లైట్లు లేక ప్రజలు, రైతులు అంధకారంలో అల్లాడుతున్నారని ఎమ్మెల్యే వెల్లడించారు. రాజానగరం నియోజకవర్గంలో 83 గ్రామాలు ఉంటే 20 చోట్ల లైన్మెన్లు లేక ప్రజల ఇబ్బందులు పడుతున్నారన్నారు. గత వైసీపీ పాలన నుండి350 వరకు అగ్రికల్చర్ కనెక్షన్లు పెండింగ్లో ఉన్నాయన్నారు. నాణ్యమైన విద్యుత్తు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గ్రామాల్లో ఏ మూలకు వెళ్లినా ఇప్పటికీ విద్యుత్ సమస్యలు వేధిస్తూనే ఉన్నాయన్నారు. ఏఈలు డిఈ లను అడిగితేగత ప్రభుత్వంలో మెటీరియల్ అందుబాటులో ఉంచలేదని చెబుతున్నారన్నారు. గతంలో డ్యామేజ్ జరిగిన చోట్ల రీప్లే చేయడానికి మంజూరు చేసినటువంటి ట్రాన్స్ఫార్మర్లను, విద్యుత్ స్తంభాలను వైసీపీ పాలకులు రియల్ ఎస్టేట్ లలో ఉపయోగించినట్లు కూడా తమ దృష్టికి వచ్చిందన్నారు. అలాగే ఇరిగేషన్ కెనాల్ ల పై ఆక్రమణలకు కూడా గతంలో విద్యుత్ కనెక్షన్ ఇచ్చేశాసన్నారు. రాజానగరం నియోజకవర్గంలో నాలుగైదు చోట్ల కెనాల్స్ పై అక్రమంగా విద్యుత్ కనెక్షన్లు ఇచ్చి విద్యుత్తును వినియోగిస్తున్నటువంటి పరిస్థితులు నెలకొన్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇలాంటి వాటిని తొలగించి, అర్హులైన రైతాంగానికి విద్యుత్ కలెక్షన్లు అందించాలని అసెంబ్లీ ద్వారా బలరామకృష్ణ కోరారు.

# డ్రోన్ ఆపరేటింగ్ లో మహిళలకు శిక్షణ

**సంగారెడ్డి, మార్చి 20 (నిఘా న్యూస్):** మహిళలను సాంకేతిక సాధికారతపై దృష్టి సారిస్తూ,మహిళలకు డ్రోన్ దీదీ / కిసాన్ డ్రోన్ ఆపరేటర్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టడం జరిగి%శీ%దని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి పేర్కొన్నారు. గురువారం ఆందోల్ మండలంలో డ్రోన్ దిది/కిసాన్ డ్రోన్ కార్యక్రమం ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 10 మండలాల నుంచి 54 మంది మహిళా స్వయం సహాయక సంఘాల ( ఎస్ హెచ్ జీ ) సభ్యులను ప్రత్యేకంగా ఎంపిక చేసి ఈ శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. ఇది రాష్ట్రంలో మొదటిసారిగా చేపడుతున్న ప్రోగ్రామ్ అవుతుందని తెలిపారు. వ్యవసాయ ఉత్పత్తి సేవల కోసం మహిళలను డ్రోన్ టెక్నాలజీలో ప్రావీణ్యం పొందేలా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యంగా ఉందని పేర్కొన్నారు. డ్రోన్ పైలట్ శిక్షణ వ్యవసాయ డ్రోన్ల వినియోగంలో మహిళలకు శిక్షణ కాల్పిస్తూన్నమని తెలిపారు. రైతులకు డ్రోన్ శిక్షణ ద్వారా రైతుల పంటల పై ఎరువుల పిచికారీ సేవలు అందించేందుకు అవకాశ%శీ% ఉందని పేర్కొన్నారు. ఒక్కొక్క ఎస్ హెచ్ జీ సభ్యులు ఒక ఏడాదికి లక్ష వరకు ఆదాయం పొందే విలు%శీ%దని తెలిపారు. ఈ టెక్నాలజీ ద్వారా వ్యయాన్ని తగ్గించడంతో పాటు, వ్యవసాయ పనులను సులభతరం చేయవచ్చునన్నారు. మహిళలకు ఆధునిక వ్యవసాయ పద్ధతుల్లో నూతన అవకాశాలు కల్పించే కార్యక్రమం అందరు మహిళలు వినియోగించు కోవలని తెలిపారు. ఈ





శిక్షణ ద్వారా మహిళలు తమ కుటుంబ ఆర్థిక స్థితిని మెరుగుపర్చుకోవడంతో పాటు, వ్యవసాయ రంగంలో నూతన టెక్నాలజీని ఉపయోగించుకునే స్థాయికి ఎదుగుతారు అని పేర్కొన్నారు. వ్యవసాయ రంగంలో డ్రోన్ల సహాయంతో ఖచ్చితమైన ఎరువుల, పురుగుమందుల వాడకం జరుగుతుందని పేర్కొన్నారు. రసాయనాల అధిక వినియోగాన్ని తగ్గించి, భూమి నాణ్యతను మెరుగుపరిచే అవకాశం అధికంగా ఉందని తెలిపారు. తక్కువ ఖర్చుతో అధిక దిగుబడికి వీలుగా ఉండే వ్యవసాయ పద్ధతులు ద్వారా రైతులకు మేలు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెటీరో సి ఎస్ ఆర్ డైరెక్టర్ సుధాకర్, సింకోసర్వీసెస్ సి ఈ ఓ రాజ సురేష్, జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్, అదనపు డి ఆర్ డి ఓ కె.జంగారెడ్డి, ఫ్లైయింగ్ హెడ్జ్ ప్రతినిధి అంజనేయులు,ఆర్డీవఓ తహసీల్దార్ ఎంపీడీఓ, ఏపీఎం సిసిలు, వివిధ గ్రామాల మహిళా ఎస్ హెచ్ జీ సభ్యులు పాల్గొన్నారు.

# పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ లో అక్రమాలు

### తెలంగాణ పబ్లిక్ సెక్టార్ ఫెడరేషన్ సెక్రటరీ జనరల్ జీటి.జీవన్



హైదరాబాద్ మార్చి 20 (నిఘా న్యూస్) తెలంగాణ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్లో జరుగుతున్న అక్రమాలను తీవ్రంగా ఖండిస్తున్నామని 89 సంస్థలకు సంస్థలకు సంబందించిన తెలంగాణ పబ్లిక్ సెక్టార్ ఫెడరేషన్ సెక్రటరీ జనరల్ జీటి.జీవన్ అన్నారు. ఈ మేరకు బుధవారం ఫెడరేషన్ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ లో ఫైనాన్స్ అడ్వైజర్ గా ఔట్సోర్సింగ్ విభాగంలో పనిచేస్తున్న ఆంధ్రప్రదేశ్ కు చెందిన ఆర్.సీ.కుమార్ ను తక్షణమే విధుల్లోంచి తొలగించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మహా ధర్నాకు పిలుపునిస్తామని హెచ్చరించారు. అతని స్థానంలో కార్పొరేషన్ కు సంబంధించిన రెగ్యులర్ ఎంప్లాయికి ప్రమోషన్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఆర్.సీ.కుమార్ తెలంగాణ పోలీస్ హెూసింగ్ కార్పొరేషన్ ఉద్యోగుల పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఇందులో భాగంగానే ఇటీవల హెడ్ ఆఫీస్ లో పని చేసే ఒక మహిళ ఉద్యోగిని బదిలీ చేశాడని అన్నారు. అతని బేసిక్ పేమెంట్ కంటే ఎక్కువగా రూ.2.50 లక్షల జీతం తీసుకుంటున్నాడని ఆరోపించారు. రెగ్యులర్ ఎంప్లాయిస్ కు రావలసిన బకాయిలను రాకుండా చేస్తూ వేధింపులకు గురి చేస్తున్నాడని ఆరోపించారు. అతనికి సంబంధించిన వారికి మాత్రమే పెద్దపీట వేస్తూ మిగతా వారికి అన్యాయం చేస్తున్నాడని అన్నారు. సుప్రసన్నకు అక్రమ డిపిసి అప్రూవల్ చేయించి ప్రమోషన్లు కల్పించారని ఆరోపించారు. ఈ విషయంపై గవర్నర్, డిప్యూటీ సీఎం, రాష్ట్ర డీజీపీ, హెూం సెక్రటరీ, సీఎస్ లను కలసి వినతి పత్రాలు అందజేయనున్నట్లు తెలిపారు. ఆంధ్రావాళ్లకు అక్రమంగా ఔట్సోర్సింగ్ కింద అపాయింట్మెంట్ ఇస్తున్నాడని ఆరోపించారు. ఉద్యోగుల డిఏ ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నాడని, అడుగుతే దౌర్జన్యంగా ప్రవర్తిస్తున్నాడని అన్నారు. ప్రభుత్వం ఇతనిపై ప్రభుత్వం వెంటనే క్రిమినల్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ఎస్సీ వర్గీకరణకు ఏపీ క్యాబినెట్ ఆమోదం

**మంద కృష్ణ మాదిగ 30 సంవత్సరాల పోరాట ప్రతిఫలం**

**కాకినాడ తెలుగుదేశం ఎస్సీ సెల్ కార్య నిర్వహణ కార్యదర్శి రత్నం**



**జగ్గంపేట, మార్చి 20 (నిఘా న్యూస్):** రాష్ట్రం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఎస్సీ వర్గీకరణకు క్యాబినెట్ ఆమోదించడం హర్షనీయమని జగ్గంపేట నియోజకవర్గం సమన్వయ కమిటీ సభ్యులు ,కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ కార్య నిర్వహణ కార్యదర్శి, రత్నం ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు దారా యేసురత్నం పేర్కొన్నారు. గురువారం జగ్గంపేటలో పత్రికలకు ప్రకటన విడుదల చేసి ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు ఆంధ్రప్రదేశ్ క్యాబినెట్ ఆమోదం తెలపడం పట్ల రాష్ట్రంలోని కోటి మంది మాదిగల తరపున ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఎస్సీ సామాజిక వర్గాల్లో అసమాన తలు లేకుండా ఆయా వర్గాల్లో మరింత వెనుకబడిన వారికి న్యాయం చేసేందుకు ఎస్సీ వర్గీ కరణ చేపట్టాలని భావించి ఆ దిశగా తొలి అడు గులు వేసిన నాయకుడు చంద్రబాబు నాయుడు అని అన్నారు. మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో చేపట్టిన మాదిగల ఉద్యమాన్ని 30 సంవత్సరాలుగా ఆయన చేస్తున్న పోరాటాలు ఆదరించి ఎస్సీ వర్గీకరణకు మొట్టమొదట మద్దతు ఇచ్చింది కూడా చంద్రబాబే అని వివరించారు. 2014-19లో మాదిగ లకు అన్యాయం జరగకూడదని భావించి, ప్రభుత్వ సంక్షేమ పథకాలను జనాభా దామాషా ప్రాతిపదికన అందించి వర్గీకరణ స్ఫూర్తిని పరిరక్షించారని కొనియాడారు. ఎస్సీ సామాజిక వర్గాలకు ఆది నుంచి టీడీపీ అండగా నిలిచిందని తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో నాడు దళి. తుల పట్ల వివక్షను నిర్మూలించేందుకు అప్పటి సీఎంగా చంద్రబాబు జస్టిన్ వున్నయ్య కమిషను నియమించారని గుర్తు చేశారు. దళితుల్లో మాల కులానికి చెందిన జీఎంసీ బాల యోగిని లోక్ సభ స్పీకర్ గాను, ప్రతిభా భారతిని శాసనసభకు స్పీకర్ గా చేసిన ఘనత చంద్రబాబుకే దక్కిందన్నారు. స్వాతంత్ర్య ఫలాలు జనాభా ప్రాతిప దికన అందరికీ సమానంగా లభించి పేదరికం నిర్మూలించాలన్న ఉద్దేశంతో 1997, జూన్ 6న సీఎం చంద్రబాబు నేతృత్వంలోని అప్పటి టీడీపీ ప్రభుత్వం ఎస్సీ రిజర్వేషన్లును ఏ, బీ, సీ, డీలుగా వర్గీకరిస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు. 1999, నవం బరు 30న రాష్ట్రపతి కేఆర్ నారాయణన్ ఆమోదంతో వర్గీకరణ అమల్లోకి వచ్చిందని పేర్కొన్నారు. 2000 నుంచి 2004 మధ్య వర్గీకరణ అమలు చేయగా నాలుగేళ్లలో మాదిగలకు, ఉపకులాలకు 24,500 ఉద్యోగాలు లభించాయంటే చంద్రబాబు నాయుడు చలవే అని కొనియాడారు. ఇదే పరిస్థితి కొనసాగి ఉంటే సమన్యాయం లభించలేదని అన్నారు. వర్గీకరణపై సుప్రీంకోర్టుకు వెళ్లడంతో వర్గీకరణ చేసే అధికారం పార్లమెంటుకే ఉందని పేర్కొంటూ 2004, నవంబరు 5న సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని తెలిపారు. ఈ తీర్పు నేపథ్యంలో అప్పటి కేంద్ర ప్రభుత్వం వర్గీకరణ కోసం ఉషా మెహ్రా కమిషన్ ను ఏర్పాటు చేసిందని వివరించారు. ఎస్సీ వర్గీకరణ అమలైన 2000-2004 మధ్య మంచి ఫలితాలు వచ్చాయని పేర్కొన్నారు . ఎస్సీ, వర్గీకరణపై పార్లమెంట్లో బిల్లుపెట్టి రాజ్యాంగ సవ రణ చేయాలని 2012, అక్టోబరు 10న ప్రధాన మంత్రికి టీడీపీ లేఖ రాసిందని వివరించారు. ఎపీ పర్గీకరణపై రాష్ట్ర ప్రభుత్వం నియమించిన రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్రా ఏకసభ్య కమిషన్ సమర్పించిన నివేదికకు మంత్రి వర్గం ఆమోదం తెలపడం అభినందనీయమని అన్నారు. 30 సంవత్సరాల కాలంగా ఎమ్మార్పీఎస్ ఉద్యమం చంద్రబాబు సహకారంతో సామాజిక న్యాయం జరిగిందని వివరించారు. చంద్రబాబుకు మాదిగ జాతి యావత్తు రుణపడి ఉంటుందని దారా యేసు రత్నం పేర్కొన్నారు.

## సామాజిక న్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యం

**ముఖ్యమంత్రి ఎమ్మెల్యేల చిత్రపటాలకు పాలాభిషేకం**



**రామడుగు, మార్చి 20 (నిఘా న్యూస్):** రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని రామడుగు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, తాజా మాజీ ఎంపీపీ జవ్వాజి హరీష్ అన్నారు. ఎస్సీ వర్గీకరణ, బీసీ రిజర్వేషన్ లు శాసనసభలో ఏకగ్రీవ ఆమోదం తెలిపినందుకు గురువారం రామడుగు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, చొప్పదండి నియోజకవర్గం శాసనసభ్యులు మేడిపల్లి సత్యం చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని వర్గాల ప్రజలకు సామాజిక న్యాయం చేస్తూ అభివృద్ధి పథాన నిలుపుతున్నారని అన్నారు. అలాగే చొప్పదండి నియోజకవర్గంలోని గత ప్రభుత్వ లోపాలను ఎత్తి చూపి, సమస్యలను వివరించి, పరిష్కారం దిశగా కృషి చేస్తున్న చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యంకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బొమ్మరవేని తిరుపతి ముదిరాజ్, పంజాల శ్రీనివాస్ గౌడ్, తడగొండ హనుమంతు, మేకల స్వామి, నీలం లక్ష్మణ్, బాపురాజ్, బండ అజయ్ రెడ్డి, తడగొండ నర్సింగ్ బాబు, ఒంటెల మురళీకృష్ణారెడ్డి, వీర్ల నరసింగారావు, నూనె సత్యం, పెంటి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల వార్షికోత్సవం







**చింతూరు, మార్చి 20 (నిఘా న్యూస్):** చింతూరు లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం మొదటి వార్షికోత్సవం, తృతీయ సంవత్సరం విద్యార్థులకు వీడ్కోలు సభ ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా చింతూరు గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు ఆఫీసర్, సబ్ కలెక్టర్ అపూర్వ భరత్, గౌరవ అతిథిగా చింతూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ షేక్.నాగుల్ మీరా విచ్చేశారు. తొలుత జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభమైనది. సభకు అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ డాక్టర్.కె.రత్న మాణిక్యం మాట్లాడుతూ కళాశాల ప్రారంభమైనప్పటి నుండి కళాశాలలో అందుబాటులో ఉన్న కోర్సులు, కళాశాల అభివృద్ధిని వివరించారు. కళాశాల అభివృద్ధికి అవసరమైన అదనపు స్థలం కోసం కృషి చేస్తున్న చింతూరు ఐ.టి.డి.ఏ పి.ఓ, డీ.ఎఫ్.ఓ, ఎఫ్.ఆర్.ఓ, చింతూరు తహసిల్దార్ తదితరులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఇటీవల ప్రధానమంత్రి ఉచ్చితార్ శిక్ష అభియాన్ నుండి మంజూరైన రూ. 5 కోట్లు సంబంధించిన వివరనాత్మక ప్రాజెక్టు నివేదికను సమర్పించి, పరిపాలన అనుమతుల కోసం వేచి చూస్తున్నట్లు తెలియజేశారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ అపూర్వ భరత్ మాట్లాడుతూ కళాశాలలో డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులను అభినందించారు. 2021-2024 బ్యాచ్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు, నగదు బహుమతులు అందజేశారు. గౌరవ అతిథిగా విచ్చేసిన జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ షేక్.నాగుల్ మీరా మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా నిర్వహించిన క్రీడలు, పలు సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రతిభ చాటిన వారికి ప్రశంసా పత్రాలు, బహుమతులను అందజేశారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కళాశాల సాంస్కృతిక విభాగ కార్యకర్త జి.హారతి వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో జి.వెంకటరావు, ఎం.శేఖర్ ఎన్.రమేష్ తదితర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# రియల్ ఎస్టేట్ ముసుగులో ఘరానా మోసం

- రియల్ ఎస్టేట్ వ్యాపారి ఎల్లయ్య, విలేఖరి రాజుపై కేసు నమోదు
- పెబ్బేరు ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి



**పెబ్బేరు, మార్చి 20 (నిఘా న్యూస్):** రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ అక్రమాలకు పాల్పడి గద్వాలకు చెందిన ఓ వ్యక్తిని మోసం చేసిన విషయమై వనపర్తి జిల్లా పెబ్బేరు పీఎస్లో పెబ్బేరు పట్టణానికి చెందిన ఇద్దరు వ్యక్తులపై పెబ్బేరు పోలీసులు క్రిమినల్ కేసులు నమోదు చేశారు. పెబ్బేరు ఎస్సై హరిప్రసాద్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం పెబ్బేరు పట్టణానికి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి గోనేల ఎల్లయ్య, బొడ్డుపల్లి రాజు అను వ్యక్తులు సర్వేనం. 369లో ప్లాట్ నం. 102/బి ప్లాటను గద్వాల టౌన్ కు చెందిన కళ్యాణ్ కుమార్ కు జీపీ ల్యాండ్ కింద ఉన్న ప్లాట్ ను అక్రమంగా రిజిస్ట్రేషన్ చేశారు. బాధితుడు కల్యాణ్ కుమార్ బుధవారం రాత్రి పెబ్బేరు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. దీంతో 318(4), 351(2), ఆర్/డబ్ల్యు3(5) బి ఎన్ ఎస్ ల కింద కేసులు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ముఖ్యంగా భూములు, ప్లాట్లు కొనుగోలు చేసేవారు ముందుగా సంబంధిత పత్రాలు సక్రమంగా వున్నది లేనిది క్షేత్రస్థాయిలోకి వెళ్లి పరిశీలించు కోవాలని సూచించారు.

# ధ్యానాంజనేయ స్వామి ఆలయ ఆదాయం 40 లక్షలు



**కర్మన్‌ఘాట్, మార్చి20 (నిఘా న్యూస్):** కర్మన్ ఘాట్ ధ్యానాంజనేయ స్వామి ఆలయం 105రోజుల హుండీ ఆదాయం లెక్కించగా 40,83,498 ఆదాయంతో పాటు కొంత విదేశీ కరెన్సీ కూడా వచ్చిందని ఆలయ ఈవో ఎన్.లావణ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇండియన్ కరెన్సీతో పాటు హుండీలో 83యూఎస్ డాలర్లు, 10గ్రేట్ బ్రిటన్ పౌండ్స్, 10అరబ్ దీరామ్స్, 5కెనడా డాలర్లు, 21సింగపూర్ డాలర్లు, 70నేపాల్ రూపాయలు, 10 యూరోలు, 1అజర్బైజాన్ మనత్‌లు భక్తులు సమర్పించినట్లుగా తెలిపారు. ప్రస్తుతం వచ్చిన హుండీ ఆదాయం గతంలో వచ్చిన సగటు ఆదాయంతో పోలిస్తే భారీగా పెరిగిందని ఆమె తెలిపారు. ఆలయంలో హుండీ లెక్కింపు జిల్లా సహాయ కమిషనర్ టి శేఖర్ పర్యవేక్షణలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు కే అంబయ్య, కే సంతోష్ కుమార్, ఎస్ శ్రవణ్ కుమార్, సిబ్బంది ఎం వెంకటయ్య, జి రమాదేవి, టి వేణుగోపాల్, స్వాతి మాజీ ధర్మకర్తలు బబ్బూరి ఆనంద్ గౌడ్, శివకేశవ స్వచ్ఛంద సేవా సమితి వాలంటీర్లు భక్తులు పాల్గొన్నారు.

## బలభద్రపురంలో... పెరుగుతున్న

# క్యాన్సర్ మరణాలు

- గ్రాసిమ్ కెమికల్ ఇండస్ట్రీ వలన దుస్థితి
- ప్రభుత్వం దృష్టి సారించాలని విజ్ఞప్తి
- అసెంబ్లీలో ఎమ్మెల్యే నల్లమిల్లి ఆందోళన



**బిక్కవోలు, మార్చి20 (నిఘా న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలోని ప్రజలు ఇటీవల ఎక్కువగా క్యాన్సర్ బారిన పడటంపై దానికి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అసెంబ్లీ ముందుకు తీసుకొచ్చారు. ఈ సందర్భంగా అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో ఇటీవల దాదాపుగా 200 మంది క్యాన్సర్ వ్యాధి బారిన పడటం చాలా ఆందోళనకరమైన విషయం అని, ఏ ప్రాంతంలోను లేని విధంగా ఒకే గ్రామంలో రెండు నుండి మూడొందల మంది క్యాన్సర్ బారిన పడి ఇప్పటికి 30 మంది మరణించడం జరిగిందని దీనికి కారణం అంతుబట్టని పరిస్థితి అక్కడ ఉన్నదని ఆయన ఆందోళన వ్యక్తపరిచారు. గత ప్రభుత్వ హయాంలో జగన్మోహనరెడ్డి ప్రత్యేక శ్రద్ధతో అప్పటి ఎమ్మెల్యే అవినీతితో నెలకొల్పిన గ్రాసిం ఇండస్ట్రీ అనే ఒక కెమికల్ ఇండస్ట్రీ వల్ల ఈ పరిస్థితి వస్తుందని ఆ గ్రామస్థులు అభిప్రాయ పడుతున్నారన్నారు. సల్ఫ్యూరిక్ యాసిడ్, కాస్టిక్ సోడాలాంటి దాదాపు 56రకాల కెమికల్స్ ఆ పరిశ్రమ నుండి ఉత్పత్తి కావడం దానివలనే ఇటువంటి అనారోగ్య సమస్యలు వస్తున్నాయని ప్రజలు భావిస్తున్నారని ప్యాక్టరీకి సంబంధించిన ముడిసరుకు , ఉత్పత్తుల రవాణా నిమిత్తం వందలాది వాహనాలు గ్రామంలో ప్రయాణించడం వలన వాయు కాలుష్యం, శబ్దకాలుష్యం వస్తుందని అంతేకాక ప్యాక్టరీ వలన జల కాలుష్యం కూడా జరుగుతుందని భావిస్తున్నారు. అనేకసార్లు కోరినప్పటికీ పర్యావరణ శాఖ ఏ విధమైన శ్రద్ధ అక్కడ చూపించడం లేదని ఇంతమంది క్యాన్సర్ బారిన పడినందున ప్రభుత్వం శ్రద్ధ తీసుకుని అక్కడ వైద్యశిబిరం ఏర్పాటు చేసి దీనికి కారణాలను తెలుసుకోవలసిన అవసరం ఉందని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రత్యేకంగా పర్యావరణ, వైద్య ఆరోగ్య శాఖలు ఈ విషయంపై దృష్టి సారించాలనిఅసెంబ్లీలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# ముదిరాజుల రాష్ట్ర స్థాయి సమావేశం

## హాజరైన వివిధ జిల్లాల ముఖ్య నాయకులు

## రానున్న స్థానిక ఎన్నికల సమరం కోసం ప్రణాళిక



**హైదరాబాద్, మార్చి 20 (నిఘా న్యూస్):** తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జగన్ మోహన్ ముదిరాజ్ అధ్యక్షతన హైదరాబాద్ లోని బీసీ భవనంలో ముదిరాజ్ రాష్ట్రస్థాయి ముఖ్యనాయకుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో మనోహరాబాద్ మండలం కాళ్ళకల్ లోని బిసి నాయకులు నత్తి మల్లేష్, బిసి సంఘ సభ్యులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్రస్థాయి బిసి సంఘాల ప్రతినిధులు నాయకులు కలిసికట్టుగా బిసి రిజర్వేషన్ కోసం సంసిద్ధం కావాలి, ముఖ్యంగా మహిళలను రాష్ట్రస్థాయిలో చైతన్య వంతులుగా తీర్చిదిద్దడమే మా ప్రధాన ఎజెండాగా ప్రయత్నం చేయాలి, ముదిరాజులు బిసి బి. నుండి బిసి ఏ. లోకి మార్చే ప్రయత్నంలో ప్రతి ముదిరాజు ముద్దుబిడ్డ ఉద్యమించాలి, స్థానిక ఎన్నికల సమరంలో బీసీలకు కేటాయించిన సీట్లలో నిల్చున్న ప్రతిచోట గెలిపించుకునే విధంగా ప్రణాళికను రూపొందించు కోవాలి, బిసి ముదిరాజ్ లు ఒకే గొడుగు కిందికి వచ్చి రిజర్వేషన్ ద్వారా ఎన్నికల్లో నిలుచున్న బిసి ముదిరాజ్ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకునే విధంగా ఉండాలి, ముఖ్యంగా యువకులు ఈ కార్యాచరణలో ప్రధాన పాత్ర పోషించాలి, రానున్న స్థానిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని జిల్లాల వారీగా, మండలాల వారిగా, గ్రామాల వారిగా యూత్ కమిటీలు, మహిళల కమిటీలు వేయడం జరుగుతుందని ఈ సమావేశంలో రాష్ట్ర స్థాయి ముఖ్య నాయకులు పేర్కొన్నారు. రాష్ట్రస్థాయి నాయకుల వెంకటయ్య, రజనీకాంత్, గుండాల శ్రీనివాస్, శంకర్, నత్తి మల్లేష్, బి చంద్రశేఖర్, యు. రాజు, భూపతి, బిక్షపతి, శ్రీనివాస్, నర్సింలు, కె. రాజు ముదిరాజులు తదితరులు పాల్గొన్నారు.

# శిథిలావస్థకు చేరిన ఘట్కేసర్ గురుకులం

## ఘట్‌కేసర్ గురుకుల్‌కు పూర్వ వైభవం తేవాలి

## ఘట్‌కేసర్ మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్



**ఘట్‌కేసర్, మార్చి 20 (నిఘా న్యూస్):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రెండు నెలల క్రితం మొట్టమొదటి సారి ఉత్తరం రాసిన ఘట్కేసర్ మాజీ సర్పంచ్ బస్సాని యాదగిరి యాదవ్. ఎంతో చరిత్ర కలిగిన ఘట్కేసర్ గురుకుల్ కళాశాల నేడు శిథిలావస్థకు చేరుకున్నది. అదే కళాశాలలో చదువుకున్న విద్యార్థి ఆ గ్రామానికి వార్డు సభ్యునిగా, సర్పంచ్ గా పది సంవత్సరాలు సేవ చేసి నాటి నుంచి నేటి వరకు గ్రామ అభివృద్ధి కోసం అనునిత్యం తనదైన శైలిలో ముందుకు సాగుతున్న జననేత అబ్బసాని యాదగిరి యాదవ్, ఆయన ఏ కార్యక్రమాన్ని తలపెట్టిన అన్ని విజయవంతమే. ఆయన దూర దృష్టితో భవిష్యత్తు తరాల కోసం ఈ గురుకుల్ కళాశాలను అభివృద్ధి చేసి యువతరానికి అందించాలనే కోణంలో రెండు నెలల క్రితం తలపెట్టిన ఉత్తరాల ఉద్యమాన్ని నేటికీ ఆ కళాశాలలో చదువుకున్న ప్రతి విద్యార్థి ప్రతిరోజు ఆయన ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉత్తరాలు రాస్తూనే ఉన్నారు. ఇందులో భాగంగా గురువారం 44వ రోజున గురుకుల్ పూర్వ విద్యార్థి బొమ్మ గోని లక్ష్మీనారాయణ గౌడ్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి, రాష్ట్ర మంత్రివర్యులకు శాసనసభలో ప్రతిపక్ష నేతలకు ఉత్తరాలను రాసి స్పీడ్ పోస్టు ద్వారా పంపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు కొత్తకొండ వెంకటేష్, నాయకులు కంది ప్రేమ్ కుమార్, ఇమ్ము, శివరాత్రి సురేష్, శ్రీనివాస్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.ద

# ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణతో రూ.11.23 కోట్లు వసూలు

## 25శాతం రాయితీని ప్లాట్ల యజమానులు సద్వినియోగం చేసుకోవాలి

## మున్సిపల్ కమిషనర్ ఎస్. రవీందర్ రెడ్డి



**అబ్దుల్లాపూర్‌మెట్, మార్చ్ 20 (నిఘా న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రకటించిన ప్లాట్ల క్రమబద్ధీకరణ (ఎల్ఆర్ఎస్) 25 శాతం రాయితీతో మార్చి 31లోపు చేయించుకొనుటకు అవకాశం కల్పించింది. పెద్దఅంబర్ పేట్ మున్సిపాలిటీ పరిధిలోని ప్లాట్ల క్రమబద్ధీకరణకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి గురువారం తేదీ.20 వరకు 32,750 ప్లాట్లకు ఫీజు వివరాలను సి.జి.జి వారు మొబైల్ ద్వారా పంపించారని అందులో నుండి సుమారుగా 1486 ప్లాట్లకు సంబంధించిన ఫీజు రూ.11.23 కోట్ల రూపాయలు వసూలు చేసినట్టు అధికారులు తెలిపారు. ఇప్పటివరకు 244 ప్లాట్ లకు సంబంధించిన ఎల్ ఆర్ ఎస్ ప్రొసీడింగ్స్ ను సంబంధితులకు ఆన్లైన్ ద్వారా ఫోన్ నెంబర్ కు పంపడం జరిగిందని ఎల్ఆర్ ఎస్ క్రమబద్ధీకరణలో పెద్దఅంబర్ పేట్ పురపాలక సంఘం తెలంగాణ రాష్ట్రంలో ముందు వరుసలో ఉందని కమిషనర్ ఎస్. రవీందర్ రెడ్డి తెలిపారు. పట్టణ పరిధిలోని ప్లాట్ల యజమానులు ఎల్ఆర్ఎస్ రుసుములో 25 శాతం రాయితీని సద్వినియోగం చేసుకొని రాయతీ పొందాలని మున్సిపల్ కమిషనర్ కోరారు.

# పేదలు నివసిస్తున్న స్థలాలకు పట్టాలు ఇవ్వాలి

- గుడిసె వాసులకు మౌలిక వసతులు కల్పించాలి
- చేవెళ్ల ఆర్డిఓ కార్యాలయం ముందు ధర్నా
- సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల

**చేవెళ్ల, మార్చి 20 (నిఘా న్యూస్):** ప్రభుత్వ స్థలంలో గుడిసెలు వేసుకున్న నిరుపేదలకు ఇండ్ల పట్టాలు ఇవ్వాల్సిందేనని సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య డిమాండ్ చేశారు.గురువారం చేవెళ్ల మున్సిపాలిటీ కేంద్రంలోని ఆర్డిఓ ఆఫీస్ ముందు చేవెళ్ల నియోజకవర్గం ఇన్చార్జి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కే.రామస్వామి ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం జరిగింది. మండల కేంద్రంలోని 75సర్వే నెంబర్లో గుడిసెలు వేసుకున్న గుడిసె వాసులకు పట్టాలు ఇవ్వాలని, భారీ ర్యాలీతో చేవెళ్ల ఆర్డీఓకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలలో ఇచ్చిన హామీలలో భాగంగా నిరుపేదలకు ఇండ్ల స్థలాలు ఇండ్ల పట్టాలు రేషన్ కార్డులు ఇవ్వవలసిందే అని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. చేవెళ్ల మున్సిపాలిటీ కేంద్రంలోని 75వ సర్వే నెంబర్ లో గత రెండు సంవత్సరాల నుంచి గుడిసెలు వేసుకొని మొక్కవోని దీక్షతో ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ చలికి వణుకుతూ జీవితాలు గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అయినా ప్రభుత్వం అధికారులు నిమ్మకు నీరెక్కినట్లు ఉంటే సరికాదని మండిపడ్డారు. నిరుపేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వవలసిందే అని తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం ప్రభు లింగం,చేవెళ్ల మండల కార్యదర్శి ఎం సత్తిరెడ్డి, శంకర్పల్లి మండల కార్యదర్శి సుధీర్, మొయినాబాద్ మండల కార్యదర్శి కే శ్రీనివాస్, మండల కార్యదర్శి నక్క జంగయ్య, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ, బి కే ఎం యు జిల్లా అధ్యక్షుడు జే అంజయ్య మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎండి మక్బూల్, ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల గీత పని వాళ్ళ సంఘం మండల కార్యదర్శి కృష్ణ గౌడ్ ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు శివ గోపాల్ రెడ్డి ఎండి జలీల్ ఏఐటీయూసీ జిల్లా కౌన్సిల్ సభ్యురాలు మీనాక్షి, లలితా సుగుణమ్మ రమాదేవి జయమ్మ భాగ్యమ్మ యాదమ్మ ఎలీషా బీరప్ప సత్యనారాయణ, పెంటయ్య యాదగిరి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.




## తల తాకట్టు పెట్టయినా

# హామీలు అమలు చేస్తాం

- ఉగాది నుంచి ఆడబిడ్డలకు సన్నబియ్యం
- పెనుబల్లి మండల పర్యటనలో మంత్రి పొంగులేటి

**కల్లూరు, మార్చి 20(నిఘా న్యూస్):** ఉగాది నుంచి ఆడబిడ్డలకు ఇచ్చిన మాట ప్రకారం సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. పెనుబల్లి మండలంలో పర్యటించిన మంత్రి పొంగులేటి రామచంద్రపురంలో ఇందిరమ్మ ఇళ్లకు శంఖుస్థాపన చేశారు. అదేవిధంగా సీసీ రోడ్లు, డ్రైన్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. పలు ప్రైవేట్ కార్యక్రమాల్లోనూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవ సభలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ప్రజల దీవెనలతో అధికారంలోకి వచ్చిన ఇందిరమ్మ ప్రభుత్వం 15నెలలు పూర్తి చేసుకుందని తెలిపారు. రాజీవ్ యువ వికాస్ అనే పేరుతో నూతన పథకానికి శ్రీకారం చుట్టడం జరిగిందని తెలిపారు. దీని ద్వారా ఒక్కో నియోజక వర్గంలో సుమారు నాలుగు వేల మందికి పైగా ఎస్సీ, ఎస్టీ బీసీ, మైనార్టీ నిరుద్యోగులకు ఉపాధి అవకాశం దొరుకుతుందని పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 25లక్షల ఇళ్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీది అని గుర్తు చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన రూ.7లక్షల కోట్లకుపైగా అప్పులకు ప్రతినెల రూ.6,500 కోట్ల రూపాయలను చెల్లిస్తున్నామని తెలిపారు. ఆ కారణంగానే కొన్ని హామీలను అమలు చేయడంలో జాప్యం జరుగుతుందని తెలిపారు. తల తాకట్టు పెట్టైనా ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తామని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా రాబోయే నాలుగేళ్లలో ఇరవై లక్షల ఇళ్లు పేదలకు ఇవ్వడం లక్ష్యమని తెలిపారు. తొలి విడతలో ఈ ఏడాది నాలుగున్నర లక్షల ఇళ్లు ఇస్తున్నట్లు పేర్కొన్నారు. రైతుబంధు ఇచ్చామని, సన్న వడ్లకు క్వింటాకు రూ. 500బోనస్ కూడా ఇచ్చామని తెలిపారు. ఇన్ని చేస్తున్నా ప్రతి పక్షాలు ఓర్వలేక తమపై విమర్శలు చేస్తున్నాయని ధ్వజమెత్తారు. రామచంద్రపురంలో కొంతమంది రైతులు ఏళ్లుగా ప్రభుత్వ అటవీ భూమిని సాగుచేసుకుంటున్నారని వాటికి ప్రభుత్వం తరుపున చట్టబద్ధత కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం టేకులపల్లి గ్రామంలో అవిరామ్ సర్వీస్ స్టేషన్ ను ప్రారంభించారు. స్థానికంగా ఉన్న పెద్దమ్మ తల్లి ఆలయాన్ని సందర్శించారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఓ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. అదేవిధంగా కల్లూరు మండలంలో పర్యటించిన మంత్రి పొంగులేటి ఎర్రబోయినపల్లి గ్రామంలో అంతర్గత సీసీ రోడ్లు, డ్రైన్ లకు శంకుస్థాపన చేశారు. పెద్దకోరుకొండి గ్రామంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ తో పాటు అంతర్గత సీసీ రోడ్లు, డ్రైన్లకు శంకుస్థాపన చేశారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభల్లో మంత్రి ప్రసంగించారు.



# సూర్య దేవుడిని తాకిన సూర్య కిరణాలు



**పెదపూడి, మార్చి 20 (నిఘా న్యూస్):** కాకినాడ జిల్లా పెదపూడి మండలం గొల్లలమామిడాడలోని శ్రీ ఉషా, పద్మిని, ఛాయా, సౌంజ్ఞ సమేత శ్రీసూర్యనారాయణ స్వామి వారి దివ్య దేవాలయంలో స్వామి అమ్మవార్లను సూర్యకిరణాలు గురువారం ఉదయం తాకాయి. ఈ సందర్భంగా అర్చకులు రేజేటి వెంకటనరశింహాచార్యులు మాట్లాడుతూ మే, సెప్టెంబర్ మాసాలలో ఉత్తరాయణం దక్షిణాయునం కాలంలో సూర్య కిరణాలు స్వామి అమ్మవార్లను ప్రతి సంవత్సరం తాకుతాయని దీనిని భక్తులందరూ మహాత్ భాగ్యదర్శనంగా భావిస్తారని అలాగే స్వామివారికి ఏడు ఆదివారం ఏడు ప్రదక్షిణలు చేయడం వల్ల కోరిన కోరికలు నెరవేరుతాయిని సంతాన భాగ్యం కలుగుతుందని సంపూర్ణ ఆరోగ్యవంతలవుతారని ఆయన వివరించారు.




Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com